
# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

తెలంగాణ | సంపుటి : 2 | సంచిక : 210 | ఎడిటర్ : వి. శ్రీనివాసరావు | పేజీలు :8 | గురువారం 23 అక్టోబర్ 2025


# పీక్స్‌కు చేరిన పొలిటికల్ హీట్




**గతంలో ఎన్నడూ లేనంతగా పొలిటికల్ హీట్‌ను పీక్స్‌కు తీసుకెళ్లాయి**

**సాధారణంగా సిట్టింగ్ సీటుకు అనివార్య కారణాల వల్ల మధ్యలో ఎన్నికలొస్తే, సానుభూతి పైనే సిట్టింగ్ ఎమ్మెల్యే కు చెందిన పార్టీ ఆశలు పెట్టుకుంటుంది**

**సానుభూతి ఓటింగ్ పై ఇంకాస్త ఎక్కువ ఆశలే పెట్టుకుంది బీఆర్ ఎస్ పార్టీ**

హైదరాబాద్

తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు గతంలో ఎన్నడూ లేనంతగా పొలిటికల్ హీట్ ను పీక్స్ కు తీసుకెళ్లాయి. సిట్టింగ్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మృతితో ఈ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు వచ్చిన విషయం తెలిసిందే. సాధారణంగా సిట్టింగ్ సీటుకు అనివార్య కారణాల వల్ల మధ్యలో ఎన్నికలొస్తే, సానుభూతి పైనే సిట్టింగ్ ఎమ్మెల్యే కు చెందిన పార్టీ ఆశలు పెట్టుకుంటుంది. అందులోనూ మాగంటి గోపీనాథ్ భార్య సునీతకు ఎమ్మెల్యే టిక్కెట్ కేటాయించడంతో సానుభూతి ఓటింగ్ పై ఇంకాస్త ఎక్కువ ఆశలే పెట్టుకుంది బీఆర్ ఎస్ పార్టీ. దీనికితోడు జూబ్లీహిల్స్ బరిలో నిలిచిన దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భార్య సునీత ఎన్నికల ప్రచారం కొనసాగుతున్న తీరు, కాస్త కొత్తగా ఉంది.కేటీఆర్ వంటి కీలక నేతలు పాల్గొన్న బీఆర్ ఎస్ ఎన్నికల సభల్లో ఎమ్మెల్యే అభ్యర్థి సునీత భావోద్వేగం ఆపుకోలేక, భర్తను అభిమానించే కార్యకర్తలను చూసి తీవ్ర దుఖంతో కన్నీళ్లు పెట్టుకుంటున్న తీరు చూసి సొంత పార్టీ నేతలే షాకవుతున్నారు. కనీసం వేదికపై నోటి నుండి మాటలు రాలేనంతగా ఆమె విలపిస్తుంటే, మాగంటి గోపీనాథ్ అభిమానులే కాదు, చూస్తున్న ఓటర్లను సైతం కలచివేస్తోంది. భర్త, పిల్లలు తప్ప ఇన్నాళ్లు రాజకీయాలను కన్నెత్తి చూడని సునీత ,ఇప్పుడు ఏకంగా హో?రాహోరీ పోరులో ఎమ్మెల్యేగా గెలుపు కోసం అధికార పార్టీతోనే పోటీపడుతున్నారు. కన్నీళ్లే ప్రచారాస్త్రంగా మాగంటి సునీత ప్రచారం కొనసాగుతున్న తీరుపై కాంగ్రెస్ నేతలు విమర్శలతో విచరుకుపడుతుంటే, మరోవైపు బీఆర్ ఎస్ నేతలు,సోషల్ మీడియాలో సైతం సునీతకు గట్టిగానే మద్దతు లభిస్తోంది. గతంలో జూబ్లీహిల్స్ లో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధి, నమ్మిన క్యాడర్, నమ్ముకున్న నియోజకవర్గ ఓటర్లతోపాటు భార్య సునీతపై సానుభూతి ఖచ్చితంగా వర్కవుట్ అవుతుందనే కొండంత ఆశతో ఉన్నారు బీఆర్ ఎస్ నేతలు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీపడుతన్న నవీన్ కుమార్ యాదవ్ సైతం రాజకీయాల్లో తానేం తక్కువ కాదంటూ మొదటి నుండి జెట్ స్పీడ్ తో దూసుకుపోతున్నారు. తీవ్ర పోటీలో సైతం సీటు దక్కించుకున్న నవీన్ , సీటు ప్రకటన క్షణం నుండి నామినేషన్ వేసే వరకూ పార్టీలో సీనియర్లు, కుల పెద్దలు, ప్రతిపక్ష పార్టీలకు చెందిన బీసీ నేతలు ఇలా ప్రతీ ఒక్కరినీ స్వయంగా వెళ్లి కలసి ,వారి మద్దతు తీసుకున్నారు.తనకు సీటు కేటాయించుకుండా అడ్డుపడ్డ అంజన్ కుమార్ యాదవ్ , అనిల్ కుమార్ యాదవ్ లను - మిగతా3లో




## టీసీఎస్ బాటలోనే వాల్‌మార్ట్

- హెచ్-1బీ వీసా అభ్యర్థుల నియామకాలు నిలిపివేత..!
- ట్రంప్ నిర్ణయంతో అమెరికాలో కార్యకలాపాలు సాగిస్తున్న టెక్ సంస్థల్లో గందరగోళం
- వాల్‌మార్ట్ హెచ్-1బీ వీసా అభ్యర్థుల నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం

## ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలి



- ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలి
- నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి
- అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలి

హైదరాబాద్

ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిఅధికారులను ఆదేశించారు. ఉస్మానియా నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనుల పురోగతిపై సీఎం సమీక్షించారు. నూతన ఆసుపత్రి అవసరాలకు తగినట్లు అధునాతన వైద్య పరికరాలను సమకూర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధునాతన పరికరాల ఏర్పాటుకు తగినట్లు గదులు, ల్యాబ్‌లు, ఇతర నిర్మాణాలు ఉండాలని ఇంజినీరింగ్ అధికారులకు సీఎం సూచించారు. ఆసుపత్రి నిర్మాణ పనులతో పాటు స్థానికులకు - మిగతా3లో




## బీహార్‌కు పైసలిస్తారు.. విద్యార్థులకు లేవా?

- మంత్రులకు బండి హెచ్చరిక
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని అడిగితే విజిలెన్స్ దాడులంటూ బ్లాక్‌మెయిల్
- బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం విద్యార్థుల, యాజమాన్యాల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోంది
- కమీషన్లు రావనే సాకుతోనే సర్కార్ పెద్దలు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడం లేదా?



## మహిళలకు శాశ్వత ఉద్యోగం

- తేజస్వీ భారీ హామీ
- తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 'జీవికా దీదీ'లకు ఉద్యోగం పర్మినెంట్ చేయడంతోపాటు, నెలకు రూ.30 వేల జీతం
- ప్రస్తుతం ఎన్‌డీఏ ప్రభుత్వం చేపడుతున్న 'జీవికా దీదీ' పథకంలోని లోపాలను చక్కదిద్ది, మహిళలకు అండగా ఉంటాం



## మా నాన్న తర్వాతి సీఎం

- ఆయనే'.. బాంబు పేల్చిన సిద్ధరామయ్య కుమారుడు
- ప్రగతిశీల మనస్తత్వం కలిగిన నాయకుడు అవసరం
- అలాంటి నాయకుడికి సిద్ధరామయ్య మార్గదర్శకుడిగా ఉంటారు

## దేశ రాజధాని ఢిల్లీలో రోజురోజుకీ క్షీణిస్తోన్న వాయు కాలుష్యం

- ప్రమాదకర స్థాయికి చేరుకున్న గాలి కాలుష్యం..
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- మరోవైపు రాజధాని ప్రాంతాన్ని దట్టమైన పొగ కమ్మేసింది






## ఇండియన్ రూపీకి రిజర్వ్ బ్యాంక్ అండ..

- రూపాయి బలోపేతం కోసం భారీగా చర్యలు
- డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మరింత దిగజారకుండా నిరోధించేందుకు భారీ ఎత్తున చర్యలు
- డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 88కి పడిపోయింది.

## ఆవిష్కరణలు, పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నాం




- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ శాస్త్ర, సాంకేతిక రంగాలకు చెందిన పరిశోధన సంస్థలు, పరిశ్రమలు హైదరాబాద్‌లో స్థాపించి బీజం వేశారు
- నాటి నుంచి బీడీఎల్, డీఆర్‌డీవో, రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ తదితర ప్రఖ్యాత సంస్థలు అభివృద్ధి చేస్తూ వస్తున్నారు
- అంతరిక్షరంగంలోనూ క్లస్టర్ ఏర్పాటు చేసి ఆ ఇండస్ట్రీని ప్రోత్సహిస్తాం

రాయదుర్గం (హైదరాబాద్)

సైన్స్, సాంకేతిక, అంతరిక్ష రంగాలకు హైదరాబాద్ నగరం కేంద్రంగా నిలుస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రాయదుర్గం జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్‌లో గ్లోబల్ ఈవెంట్స్ ఆఫ్ పయనీరింగ్ అండ్ అడ్వాన్సింగ్ క్వెస్ట్ (జియోప్యాక్) ఆధ్వర్యంలో బయో ఇన్‌స్పైర్డ్ ఫ్రాంటియర్స్-2025 సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. - మిగతా3లో

# టీసీఎస్ బాటలోనే వాల్‌మార్ట్




అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే వారికి డొనాల్డ్ ట్రంప్ భారీ షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. విదేశీ నిపుణుల నియామకానికి జారీ చేసే హెచ్-1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుంను లక్ష డాలర్లకు పెంచారు. ట్రంప్ నిర్ణయంతో అమెరికాలో కార్యకలాపాలు సాగిస్తున్న టెక్ సంస్థల్లో గందరగోళం నెలకొంది. ఈ ఫీజు పెంపు కారణంగా, వీసా అభ్యర్థులను నియమించుకోవడంలో పలు టెక్ సంస్థలు వెనకడుగు వేస్తున్నాయి. ట్రంప్ నిర్ణయంతో ఈ ఆర్థిక సంవత్సరంలో హెచ్-1బీ వీసాదారులను అమెరికాలో ఉద్యోగులుగా నియమించుకోమని దేశంలోనే అతిపెద్ద ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికాకు చెందిన రిటైల్ దిగ్గజం వాల్‌మార్ట్ కూడా అలాంటి నిర్ణయమే తీసుకున్నట్లు తెలుస్తోంది. వాల్‌మార్ట్ హెచ్-1బీ వీసా అభ్యర్థుల నియామకాలను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఈ మేరకు బ్లూమ్‌బర్గ్ నివేదించింది. హెచ్-1బీ వీసా నియామక విధానాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి ఒకరు తెలిపినట్లు బ్లూమ్‌బర్గ్ నివేదించింది. అయితే, కస్టమర్లకు ఉత్తమ సేవ అందించేందుకు, ప్రతిభావంతులను నియమించడంలో కట్టుబడి ఉన్నట్లు పేర్కొంది. కాగా, ప్రస్తుతం వాల్‌మార్ట్‌లో 2,390 హెచ్-1బీ వీసా హోల్డర్లు పని చేస్తున్నారు.

**లక్ష డాలర్ల ఫీజు వారికే!**

హెచ్1బీ వీసా దరఖాస్తు ఫీజును లక్ష డాలర్లకు(దాదాపు రూ. 88 లక్షలు) పెంచిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం నెలరోజుల తర్వాత ఫీజును ఎలా చెల్లించాలో, ఈ ఫీజు నుంచి ఎవరికి మినహాయింపు లభిస్తుందో వివరాలు వెల్లడించింది. అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) సోమవారం ఫీజు పేమెంట్ పోర్టల్‌ను ప్రవేశపెడుతూ ఫీజు చెల్లించినట్లు రసీదు సమర్పించిన దరఖాస్తుదారులు మాత్రమే తదుపరి అడుగులు వేయాలని, అయితే కొందరు స్టూడెంట్ వీసాదారులకు మాత్రం ఫీజు రాయితీ ఉంటుందని తెలిపింది. ఎఫ్-1 వీసాలపై ఉన్న అంతర్జాతీయ విద్యార్థులు, ఎల్-1 వీసాలపై ఉన్న ప్రొఫెషనల్స్ తోసహా ప్రస్తుత వీసాదారులు హెచ్-1బీ హోదా కోసం దరఖాస్తు చేసినపుడు లక్ష డాలర్లను చెల్లించవలసిన అవసరం లేదని యూఎస్‌సీఐఎస్ వెల్లడించింది. అమెరికా వెలుపల ఉన్న వ్యక్తులు దాఖలు చేసే దరఖాస్తులకు మాత్రం కొత్త ఫీజు వర్తిస్తుందనిగ్రీన్ అండ్ స్పీగెల్‌కు చెందిన డాన్ బెర్గెర్ ఓ ఇంటర్వ్యూలో చెప్పినట్లు ఫోర్బ్స్ తెలిపింది. అమెరికాను వీడి ఉండి ప్రస్తుత హెచ్-1బీ వీసాపై దేశంలోకి తిరిగి ప్రవేశించడం కోసం మళ్లీ దరఖాస్తు చేసుకునే వారికి కొత్త ఫీజు వర్తిస్తుందని యూఎస్‌సీఐఎస్ తెలిపింది. హోదా మార్పు లేదా స్టే పొడిగింపునకు దరఖాస్తుదారు అర్హుడు కాదని తాము నిర్ధారిస్తే కంపెనీ యజమాని ఫీజును చెల్లించాల్సిన అవసరం ఉంటుందని యూఎస్‌సీఐఎస్ పేర్కొంది.

**అమెజాన్ టాప్..**

అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే వారికి డొనాల్డ్ ట్రంప్ భారీ షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. విదేశీ నిపుణుల నియామకానికి జారీ చేసే హెచ్-1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుంను లక్ష డాలర్లకు పెంచారు. ఈ మేరకు కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేశారు. ట్రంప్ చర్య భారతీయులపై తీవ్ర ప్రభావం పడనుంది.భారత్‌కు చెందిన పలు దిగ్గజ సంస్థలు ఎక్కువగా హెచ్-1బీ వీసాలతోనే అమెరికాలో తమ వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఈ వీసాలతోనే భారతీయుల్ని నియమించుకుంటున్నాయి. ఇందులో అమెజాన్ సంస్థ టాప్‌లో ఉంది. ఆ తర్వాత టాటా కన్సల్టెన్సీ రెండోస్థానంలో నిలిచింది. యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ డేటా ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరం జూన్ నాటికి అమెజాన్ దాదాపు 10,044 హెచ్-1బీ వీసాలను ఉపయోగించింది. ఆ తర్వాత టీసీఎస్ 5,505, మైక్రోసాఫ్ట్ (5,189), మెటా (5,123), యాపిల్ (4,202), గూగుల్ (4,181), డెలాయిట్ (2,353), ఇన్ఫోసిస్ (2,004), విప్రో (1,523), టెక్ మహీంద్రా అమెరికాస్ (951), ఒరాకిల్ (2,092), అమెజాన్ వెబ్ సర్వీసెస్ (2,347), కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ (2,493), వాల్‌మార్ట్ అసోసియేట్స్ (2,390) హెచ్-1బీ వీసాలను దక్కించుకున్నాయి. ఇవే కాకుండా అమెరికాకు చెందిన పలు కంపెనీలు కూడా హెచ్-1బీ వీసాలతో ఎక్కువమంది భారతీయులను నియమించుకుంటున్నాయి. వాటిపై కూడా తీవ్ర ప్రభావం పడనుంది.

**హెచ్-1బీ ఉద్యోగులను నియమించుకోం : టీసీఎస్**

టీసీఎస్ అమెరికాలో తమ ఉద్యోగుల నియామక వ్యూహంపై ఇటీవలే స్పష్టతను ఇచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలో హెచ్-1బీ వీసాదారులను అక్కడ ఉద్యోగులుగా నియమించుకోమని ఆ కంపెనీ సీఈవో కృతివాసన్ తెలిపారు. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం స్థానిక ప్రతిభావంతుల నియామకంపై టీసీఎస్ దృష్టి పెడుతుంది. ప్రస్తుతం అమెరికాలోని సుమారు 33 వేల టీసీఎస్ ఉద్యోగుల్లో సుమారు 11 వేల మంది హెచ్-1బీ వీసాదారులు ఉన్నారు. హెచ్-1బీ వీసా కలిగిన ఉద్యోగులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలనుకుంటున్నట్టు కృతివాసన్ తెలిపారు. ఉద్యోగుల కోసం ఎల్-1వీసాల సదుపాయం ఉన్నప్పటికీ అవి హెచ్-1బీని పూర్తిగా భర్తీ చేయలేవని ఆయన చెప్పారు.

# ఇండియన్ రూపీకి రిజర్వ్ బ్యాంక్ అండ..




అమెరికా కఠిన నిర్ణయాలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో తీవ్ర ఒత్తిడికి గురవుతున్న భారత రూపాయికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అండగా నిలిచింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మరింత దిగజారకుండా నిరోధించేందుకు భారీ ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఆగస్టు నెలలో ఏకంగా 7.69 బిలియన్ అమెరికన్ డాలర్లను (సుమారుగా రూ.67 వేల కోట్లు) మార్కెట్లో విక్రయించినట్లు ఆర్బీఐ తన తాజా బులెటిన్‌లో వెల్లడించింది. ఇటీవల డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో 88కి పడిపోయింది. ఆగస్టు నెలలో రూపాయి విలువ 1.6 శాతం వరకు క్షీణించడంతో కేంద్ర బ్యాంక్ జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. సాధారణంగా మార్కెట్లో డాలర్‌కు డిమాండ్ పెరిగినప్పుడు రూపాయి బలహీనపడుతుంది. అలాంటప్పుడు ఆర్బీఐ తన విదేశీమారక నిల్వల నుంచి డాలర్లను అమ్ముతుంది. దాంతో మార్కెట్లో డాలర్ల సరఫరా పెరిగి, రూపాయి విలువ స్థిరపడుతుంది. జూలై నెలతో పోలిస్తే ఆగస్టులో ఆర్బీఐ విక్రయించిన డాలర్లు ఏకంగా మూడు రెట్లు అధికం కావడం గమనార్హం. మార్కెట్లో తీవ్రమైన అనిశ్చితి ఉన్నప్పుడు మాత్రమే తాము జోక్యం చేసుకుంటామని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఒకవైపు డాలర్లను విక్రయిస్తూనే మరోవైపు ఆర్బీఐ వ్యూహాత్మకంగా బంగారం నిల్వలను పెంచుకుంటోంది. రెండు నెలల విరామం తర్వాత సెప్టెంబర్‌లో కొత్తగా 200 కిలోల పసిడిని కొనుగోలు చేసింది. దాంతో ఆర్బీఐ దగ్గరున్న మొత్తం బంగారం నిల్వలు 880.18 టన్నులకు చేరాయి. వాటి విలువ సుమారు రూ. 8.36 లక్షల కోట్లుగా ఉంది. ఏ దేశ కేంద్ర బ్యాంకు వద్దనైనా బంగారం నిల్వలు ఎక్కువగా ఉంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ, కరెన్సీపై అంతర్జాతీయంగా నమ్మకం పెరుగుతుంది. సంక్షోభ సమయాల్లో బంగారం సురక్షితమైన ఆస్తిగా పనిచేస్తుంది. విదేశీ మారక నిల్వల్లో డాలర్ల వంటి కరెన్సీలు ఉన్నప్పటికీ, బంగారం నిల్వలు ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వాన్ని ఇస్తాయి. అధిక బంగారం నిల్వలు దేశ రేటింగ్ మెరుగుపడటానికి కూడా దోహదపడతాయి. తద్వారా తక్కువ వడ్డీకే అంతర్జాతీయ రుణాలు పొందే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో ఆర్బీఐ చేపడుతున్న ద్వంద్వ వ్యూహం రూపాయిని బలోపేతం చేయడానికేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

# త్వరలో భారత్‌కు మెహుల్ చోక్సీ

## అప్పగింత విషయంలో కీలక వ్యాఖ్యలు చేసిన బెల్జియం కోర్టు..!



పంజాబ్ నేషనల్ బ్యాంకు కుంభకోణంలో పారిపోయిన వ్యాపారవేత్త, ఆర్థిక నేరగాడు మెహుల్ చోక్సీని భారత్‌ను తీసుకువచ్చేందుకు మార్గం సుగమమైంది. చోక్సీని భారత్‌కు అప్పగించే విషయంలో బెల్జియం కోర్టు బుధవారం కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్, బెల్జియన్ చట్టాల ప్రకారం చోక్సీని భారత్‌కు అప్పగించడంలో ఎలాంటి అడ్డంకులు లేవని స్పష్టం చేసింది. బెల్జియంలోని ఆంట్వెర్ప్‌లోని ఒక కోర్టు తన తీర్పులో చోక్సీ నేరాలు భారత శిక్షాస్మృతి లోని సెక్షన్లు 120-%దీ, 201, 409, 420, 477-ూ% కింద చట్టం ప్రకారం శిక్షార్హమైనవని తెలిపింది. చోక్సీపై మోసం, దుర్వినియోగం, ఫోర్జరీ అభియోగాలు బెల్జియన్ చట్టం ప్రకారం కూడా శిక్షార్హమైనవని కోర్టు స్పష్టం చేసింది. ఛోక్సీ బెల్జియం పౌరుడు కాదని గుర్తుచేసింది. నేరాలు 2016 డిసెంబర్ 31.. ఒకటి జనవరి 2019 మధ్య భారత్‌లో జరిగాయని.. బెల్జియన్ చట్టం ప్రకారం ప్రాసిక్యూషన్ కాలపరిమితికి లోబడి ఉందదని తీర్పు స్పష్టం చేసింది. అయితే, భారత్ ఆదేశాలకు తనను ఆంటిగ్వా నుంచి కిడ్నాప్ చేశారంటూ చోక్సీ చేసిన వాదలను కోర్టు తోసిపుచ్చింది. ఆరోపణలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవంటూ కొట్టిపడేసింది. చోక్సీ అప్పగింత అనంతరం అతడిని ఉంచే జైలుకు సంబంధించి భారత ప్రభుత్వం అందించిన వివరాలను ఈ సందర్భంగా కోర్టు ప్రస్తావించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుంచి తీసుకున్న దాదాపు రూ.13 వేల కోట్ల రుణాలను ఎగ్గొట్టిన చోక్సీ, మేనల్లుడు నీరవ్ మోదీ దేశం విడిచి పారిపోయారు. చోక్సీ ఆంటిగ్వా బార్బుడాకు పారిపోగా.. నీరవ్‌మోదీ లండన్‌లో ఉంటున్నాడు. ఇటీవల అంట్వర్ప్‌లోని కోర్టు చోక్సీని భారత్‌కు అప్పగించేందుకు ఆమోదం తెలిపింది. భారత్‌కు చోక్సీని అప్పగిస్తే ఆయనను ముంబయిలోని ఆర్థర్ రోడ్ జైలులోని బ్యారక్ నెంబర్ 12లో ఉంచుతామని అధికారులు కోర్టుకు హామీ ఇచ్చారు. బ్యారక్ దాదాపు 46 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంటుందని.. రెండు సెల్‌లు, ప్రైవేట్ టాయిలెట్ సౌకర్యాలు ఉన్నాయని.. వైద్య సహాయం ఉంటుందని అధికారులు తెలిపారు. అయితే, తాను అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్నానని.. సరైన చికిత్స అందదని చోక్సీ చేసిన వాదనలు కోర్టు తోసిపుచ్చింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్‌ను రూ.13వేలకోట్లకు పైగా మోసం చేసి చోక్సీ, నీరవ్ మోదీ దేశం విడిచి పరారయ్యారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు ఆయనను భారత్‌కు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. భారత్ విజ్ఞప్తి మేరకు బెల్జియం పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత భారత్ ఆంట్వెర్ప్ కోర్టులో భారత్‌కు అప్పగించాలని పిటిషన్ వేసింది. ఆ తర్వాత చోక్సీ పలుసార్లు బెయిల్ పిటిషన్లు దాఖలు చేయగా కోర్టు తిరస్కరిస్తూ వచ్చింది. హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ గతంలో చోక్సీ నిర్బంధం, ఆరోగ్య సంరక్షణ విషయంలో బెల్జియంకు పలు హామీలు ఇచ్చింది.

## మహిళలకు శాశ్వత ఉద్యోగం



**పట్నా:** బిహార్‌లో వచ్చేనెల(నవంబర్)లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో నేతల ప్రచార పర్వం కొనసాగుతోంది. తాజాగా రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జేడీ) నేత తేజస్వీ యాదవ్ రాష్ట్రంలోని మహిళలకు భారీ హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 'జీవికా దీదీ'లకు ఉద్యోగం పర్మినెంట్ చేయడంతోపాటు, నెలకు రూ.30 వేల జీతం అందిస్తామన్నారు. ప్రస్తుతం ఎన్‌డీఏ ప్రభుత్వం చేపడుతున్న 'జీవికా దీదీ' పథకంలోని లోపాలను చక్కదిద్ది, మహిళలకు అండగా ఉంటామని తేజస్వి యాదవ్ పేర్కొన్నారు. ఆర్‌జేడీ నేత నేత తేజస్వీ యాదవ్ తన ఎన్నికల ప్రచారంలో 'జీవికా దీదీ'లపై హామీల వర్షం కురిపించారు. బిహార్‌లో తమ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే 'జీవికా దీదీ'లకు రూ. 30 వేల జీతంతోపాటు వారు తీసుకున్న రుణాలపై వడ్డీని మాఫీ చేస్తామని, బీమా కవరేజీని అందిస్తామని హామీనిచ్చారు. ఎన్‌డీఏ ప్రభుత్వ చేపట్టిన 'జీవికా దీదీ' పథకం తీరుతెన్నులపై తేజస్వీ పలు విమర్శలు చేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో 'జీవికా దీదీ'లకు అన్యాయం జరుగుతున్నదనే విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఈ పథకంలోని మహిళలను పర్మినెంట్ చేయాలని, వారికి ప్రభుత్వ ఉద్యోగుల హోదా కల్పించాలని తాము నిర్ణయించామని తేజస్వీ పేర్కొన్నారు. వారి జీతం కూడా నెలకు రూ. 30 వేలకు పెంచుతామని, ఇది సాధారణ ప్రకటన కాదని అన్నారు. జీవికా దీదీల దీర్ఘకాల డిమాండ్ సాకారం చేయనున్నామని తేజస్వి యాదవ్ పట్నాలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. జీవికా దీదీల ప్రస్తుత రుణాలపై వడ్డీని మాఫీ చేస్తామని, రాబోయే రెండేళ్లకు వడ్డీ లేని రుణాలు అందిస్తామన్నారు. దీనికితోడు ప్రతి జీవికా దీదీకి నెలకు రూ. రెండువేల అదనపు భత్యం, రూ. ఐదు లక్షల బీమా కవరేజ్ అందిస్తామన్నారు. కాగా 'జీవికా దీదీ' పథకం ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో కీలకాంశంగా మారింది.

## 'మా నాన్న తర్వాతి సీఎం



**బెంగళూరు:** కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కుమారుడు ఎమ్మెల్సీ యతీంద్ర సిద్ధరామయ్య బాంబు పేల్చారు. మా నాన్న కెరీర్ ముగిసింది. ఇక కర్ణాటక కాంగ్రెస్‌ను ముందుండి నడిపించే శక్తిసామర్థ్యాలు, ముఖ్యమంత్రి అయ్యే అర్హత ఆ రాష్ట్ర ప్రజా పనుల వ్యవహారాల శాఖ మంత్రి (పీడబ్ల్యూడీ) సతీష్ జార్కిహోళికే ఉన్నాయని వ్యాఖ్యానించారు. బెళగావి జిల్లాలోని రాయ్‌బాగ్ తాలూకా కప్పలగుడ్డి గ్రామంలో మహాకవి కనకదాసు విగ్రహ ఆవిష్కరణలో యతీంద్ర సిద్ధరామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా యతీంద్ర తన తండ్రి, సీఎం సిద్ధరామయ్య రాజకీయ భవిష్యత్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'నా తండ్రి తన రాజకీయ జీవితంలో చివరి దశలో ఉన్నారు. ఈ దశలో, ఆయనకు బలమైన భావజాలం, ప్రగతిశీల మనస్తత్వం కలిగిన నాయకుడు అవసరం. అలాంటి నాయకుడికి సిద్ధరామయ్య మార్గదర్శకుడిగా ఉంటారు. ఆ నాయకుడే మంత్రి సతీష్ జార్కిహోళి. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నిలబెట్టి, పార్టీని సమర్థవంతంగా నడిపించగల వ్యక్తి. అటువంటి సైద్ధాంతిక విశ్వాసం ఉన్న నాయకుడిని గుర్తించడం చాలా అరుదు' అని నేను గట్టిగా నమ్ముతున్నాను. సతీష్ సీఎంగా బాధ్యతలు చేపట్టాలని కోరుకుంటున్నాను' అని పేర్కొన్నారు.

**హీటెక్కిస్తున్న యతీంద్ర సిద్ధరామయ్య కామెంట్స్!**

కర్ణాటక కాంగ్రెస్‌లో అంతర్గత రాజకీయాలు మళ్లీ వేడెక్కుతున్నాయి. రాజకీయ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. యతీంద్ర సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలు వ్యూహాత్మకంగా ఉన్నాయని భావిస్తున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో రెండు ప్రధాన వర్గాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒకటి సీఎం సిద్ధరామయ్య వర్గం, మరొకటి డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వర్గం. గత కొన్ని నెలలుగా 'కర్ణాటక సీఎం మార్పు' అనే ఊహాగానాలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. పార్టీ అంతర్గత ఒప్పందం ప్రకారం, సిద్ధరామయ్య పదవీ కాలం ముగిసిన తర్వాత డీకే శివకుమార్ ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించనున్నారనే వార్తలు చక్కెర్లు కొడుతున్నాయి. అయితే, డీకే శివకుమార్ ఈ ఊహాగానాలను ఖండిస్తూ..'నాకేం అంత తొందర లేదు' అంటూ స్పందించారు. ఇలాంటి పరిస్థితుల్లో యతీంద్ర చేసిన తాజా వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఆయన తన తండ్రి తర్వాత సీఎం పదవికి సతీష్ జార్కిహోళి మాత్రమే అర్హుడు అంటూ కామెంట్లు చేశారు. డీకే శివకుమార్ వర్గాన్ని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## దేశ రాజధాని ఢిల్లీలో రోజురోజుకీ క్షీణిస్తోన్న వాయు కాలుష్యం

**న్యూ ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకీ క్షీణిస్తోంది. దీపావళి అనంతరం గాలి కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుకుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రకారం దీపావళి అనంతరం రెండు రోజుల తర్వాత బుధవారం ఉదయం ఢిల్లీలో వాయు కాలుష్యం అధ్వాన స్థితికి చేరింది. ఏకంగా ఏక్యూఐ లెవెల్స్ 345గా నమోదయ్యాయి. ఉదయం 6:15 గంటల సమయంలో అశోక్ విహార్, బవానా, దిల్షాద్ గార్డెన్ ప్రాంతాల్లో ఏక్యూఐ 380గా నమోదైంది. డీటీయూ, ఎయిర్‌పోర్ట్, లోధి రోడ్డు సహా ఇతర ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచీ 300 కంటే ఎక్కువగానే నమోదైంది. మరోవైపు రాజధాని ప్రాంతాన్ని దట్టమైన పొగ కమ్మేసింది. దీంతో విజిబిలిటీ కూడా పడిపోయింది. ముందు వెళ్తున్న వాహనాలు కూడా కనిపించని పరిస్థితి. ఫలితంగా రాజధాని వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.సుప్రీంకోర్టు విధించిన మూడు గంటల పరిమితిని ఉల్లంఘించి చాలా మంది ప్రజలు టపాసులు కాల్చడంతో మంగళవారం ఢిల్లీలోని రెడ్ జోన్‌లో వాయు నాణ్యత చాలా తక్కువ (వెరీ పూర్) స్థాయిలో నమోదైన విషయం తెలిసిందే. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి బులెటిన్ ప్రకారం మంగళవారం ఉదయం 8 గంటలకు వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) 352 పాయింట్లుగా నమోదైంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ పరిమితి కంటే ఇది 15 రెట్లు ఎక్కువ. ఈ నెల 20న ఏక్యూఐ 345 పాయింట్లుగా నమోదైంది.ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్‌కాస్టింగ్ అండ్ రిసెర్చ్ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించవచ్చు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఒఖీఎ) 0-100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉండి, కాలుష్యం లేదని, ఒఖీఎ 100-200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. ఇక ఒఖీఎ 200-300 మధ్య ఉంటే గాలి నాణ్యత అధ్వాన్నంగా ఉందని, ఒఖీఎ 300-400 మధ్య ఉంటే గాలి నాణ్యత మరింత అధ్వాన్నంగా ఉందని, ఒఖీఎ 400-500 మధ్య ఉంటే కాలుష్యం తీవ్ర స్థాయిలో ఉందని అర్థం చేసుకోవచ్చు.

# 8 ఏళ్ల పాటు ఒంటరి పోరాటం చేసిన శివరంజని

**హైదరాబాద్ :** పట్టువదలని విక్రమార్కుడి కథలు మనం చిన్నప్పుడు చదువుకిని ఉంటాం.. కానీ హైదరాబాద్‌కు చెందిన పిల్లల వైద్యురాలు శివరంజని సంతోష్ చేసిన పోరాటం.. దేశ ఆరోగ్య విభాగాన్ని కదిలించింది. సమాజపు ఆరోగ్య పరిరక్షణ కోసం, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యం కోసం గళం వినిపించిన ఆమె ప్రయత్నాలు ఫలాన్నిచ్చాయి. ఆమె సాధించిన విజయం ఇప్పుడు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. భారత ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికార సంస్థ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ఫుడ్ సేఫ్టీ కమిషనర్లు మరియు లైసెన్స్ అధికారి?లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది: “ఇకపై ఎలాంటి ఫుడ్ ప్రాడక్ట్స్‌పై అనే పదాన్ని వాడకూడదని నిర్దేశించింది. ఇందుకోసం హైదరాబాద్‌కు చెందిన శివరంజని 8ఏళ్లపాటు పోరాటం చేశారు. ఆమె పోరాటం ఫలించి ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్ ఫిల్మ్ నగర్ ప్రాంతంలో చిన్నపిల్లల క్లినిక్ నిర్వహిస్తున్న డాక్టర్ శివరంజని. లేబుల్‌తో టెట్రా ప్యాక్‌లలో విక్రయిస్తున్న ఎనర్జీ డ్రింకులు ఆరోగ్యానికి హానికరం అని గుర్తించారు. వాటి విక్రయాలు ఆపేయాలని... పేరు తీసేయాలని ఆమె డిమాండ్ చేస్తూ..వచ్చారు. దీనిపై 8ఏళ్ల పాటు సుదీర్ఘంగా పోరాటం చేశారు. ఎట్టకేలకు అక్టోబర్ 14న అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆర్డర్ వచ్చిన వెంటనే డాక్టర్ శివరంజనీ భావోద్వేగానికి గురయ్యారు. 8 ఏళ్లపాటు తాము ఎంత పోరాటం చేసిందీ తలుచుకుని కన్నీళ్లు పెట్టుకున్నారు. “ఇది నాకు చాలా పెద్ద రిలీఫ్‌గా ఉంది. ఇన్నేళ్ళుగా ప్రైవేటు కంపెనీలు పేరుతో ప్రజలను మోసం చేస్తున్నాయి. అసలు అనేది ప్రాణాలు కాపాడే ఔషధం. దీన్ని తప్పుడు లేబులింగ్, వక్రీకృత మార్కెటింగ్ ద్వారా సంప్రదించి, అసలు దీన్ని తీసుకుంటే ? ముఖ్యంగా పిల్లలకు, పెద్దలకు డయేరియా మరింత ముదిరేలా చేస్తుంది. ఈ అవినీతి మీద పోరాటం ఇప్పుడు ఫలితాన్నిచ్చింద”న్నారు. అధిక చక్కెరవున్న డ్రింక్స్ ను అనే పేరు ద్వారా ప్రజలకు అమ్మడమే కాకుండా, ఔషధాలుగా ప్రచారం చేశారు. “ఒకవైపు మన దేశంలో ఐదు సంవత్సరాల



లోపు పిల్లల్లో 13% మరణాలకు డయేరియా కారణమవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో పేరుతో పిల్లలకు తప్పు సమాచారం ఇచ్చిన వారిని ఎలా క్షమించగలం?” అని డా. శివరంజని ప్రశ్నించారు.ప్రపంచవ్యాప్తంగా అనేది చికిత్స కోసం ఉపయోగించే ప్రత్యేకమైన ఫార్ములా. ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్ చేసిన ఫార్ములా ప్రకారం లీటర్‌కు 2.6 గ్రాములు సోడియం క్లోరైడ్, 1.5 గ్రాముల పొటాషియం క్లోరైడ్, 2.9 గ్రాముల సోడియం సిట్రేట్, 13.5 గ్రాముల డెక్స్ట్రోస్ ఉండాలి. ఇది డయేరియా వంటి పరిస్థితులలో భద్రతగా శరీరాన్ని రక్షించడానికి, ఒత్తిడిని తగ్గించడానికే కేటాయించారు. శరీరం నీరసించిపోయినప్పుడు.. లవణాలను ఎక్కువగా కోల్పోయినప్పుడు వైద్యులు దీనిని సిఫారసు చేస్తారు. కానీ ఇదే పేరుతో మార్కెట్‌లో చాలా ఎనర్జీ డ్రింకులు వచ్చేశాయి. పేరుతో ఎనర్జీ డ్రింక్స్, ఇతర తేనె/ఫ్రూట్ బేస్డ్ డ్రింక్స్ అమ్ముతున్నారనే విషయం డాక్టర్ శివరంజని గమనించారు. ఈ డ్రింక్‌లలో చక్కెర అధికంగా ఉండడం, అసలు ఒరాక్షకు అవసరమైన సంతులిత లవణాలు ఉన్నదీ లేదో తెలియదు. కొన్ని ప్యాకెట్ల లీటర్‌కు 120 గ్రాముల కంటే ఎక్కువ చక్కెర! అలాంటి డ్రింక్‌లు అసలు డీహైడ్రేషన్ ఉన్న చిన్నారులకు మరింత ప్రమాదకరం.ప్రమాదకరమైన చెక్కర పానీయాలన్ని పేరుతో అమ్మకాలు చేయడంపై నేరుగా పోరటానికి దిగారు శివరంజని..!మొదట్లో ఆమె, సోషల్ మీడియా వేదికల ద్వారా ఈ మోసాన్ని తేల్చుకునే ప్రయత్నం చేశారు. అందరినీ హెచ్చరించారు, “మీరు పిల్లల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పెట్టవద్దు.” యధేచ్ఛగా కంపెనీలు అని ప్రచారం చేసే ఉత్పత్తులను నిలిపేయాలని కోరారు. రెగ్యులేటరీ ఆధికారి దగ్గర స్పందన రాలేదు. చివరకు ద్వారా పరిష్కారం కోసం ప్రయత్నించారు. అక్కడ కూడా అనుకున్నంత స్పందన లేదు. 2022లో తెలంగాణ హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం దాఖలు చేశారు. మొదట కోర్టు ఆమెతోఏకీభవించింది. 2022 ఏప్రిల్‌లో ఫేక్ ఎనర్జీ డ్రింక్స్‌పై ఒరాక్ష ట్యాగ్ వేయడాన్ని నిషేధించింది. కానీ, కొన్ని నెలలకే వెనకడుగు వేసింది. ‘ఈ డ్రింక్ చిఊా ప్రమాణాలకు అనుగునమైన ఒరాక్ష కాదు’ అనే డిస్క్లెయిమర్‌తో బ్రాండ్‌ను తిరిగి అనుమతించింది. ఫార్మా జెయింట్స్ ఏదో ఒక రూపంలో తనను ఓడించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలుసుకున్న శివరంజనీ పోరాటాన్ని మరింత తీవ్రం చేశారు. ఈసారి కేంద్ర ఆరోగ్యశాఖ బ్రాండ్ ఎనర్జీ డ్రింకులు తయారు చేస్తున్న సంస్థలను పార్టీలను చేస్తూ మరో ఖఎఒ వేశారు. ఆమె ఫోరాటం ఫలించి అక్టోబర్ 14న తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై ప్రమాణాలకు లోబడి లేనటువంటి ఒక్క ఉత్పత్తి కూడా ఒరాక్ష ట్యాగ్ వాడరాదు. పేరు, ట్రేడ్‌మార్క్, బ్రాండ్లలో ఉపయోగించినా నిబంధనలకు విరుద్ధమే. అని ఆదేశాలిచ్చింది. ఇప్పటిదాకా చేపట్టిన డాక్టర్ శివరంజని పోరాటం ద్వారా దేశవ్యాప్తంగా వేల కొలదిగా చిన్నారులకు, వారికి పట్టిన తల్లిదండ్రులకు అండగా నిలిచారు. ఒక్క మహిళ నిరల్లాడిన దీర్ఘకాల పోరాటం భారత ఆరోగ్య రంగాన్ని మారుస్తూ, అందరికీ స్ఫూర్తిగా నిలిచింది.డాక్టర్ శివరంజని పోరాటం, ఫార్మా కంపెనీలను ఎదుర్కొని ఆమె చూపించిన తెగువ.. ప్రజల ఆరోగ్యాన్ని రక్షించడంలో చారిత్రక స్థానం సంపాదించాయి. ముఖ్యంగా సరైన అవగాహన లేక.. మెడికల్ షాపుల్లో అమ్ముతున్న అధిక చెక్కర కలిగిన ఎనర్జీ డ్రింకులను కొనుగోలు చేస్తూ.. పిల్లల ఆరోగ్యాన్ని చేతులారా చెడగొట్టుకుంటున్నారు

# పతాకస్థాయికి చేరిన ప్రచారం

**హైదరాబాద్ :** జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక ప్రచారం ఊపందుకుంది. మరో 20 రోజుల పాటు ఎన్నికల ప్రచారం జరగనుంది. నవంబర్ 9వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఉపఎన్నిక ప్రచార ఘట్టం ముగియనుంది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలు ఈ ఉపఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. పార్టీ కార్యకర్తలు, నేతలు తమ పార్టీ గెలుపుకు శక్తివంచన లేకుండా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కృషి చేస్తున్నారు. అయితే, ఇప్పటి వరకు అధికార కాంగ్రెస్ గెలుపుకు సీఎం రేవంత్ రెడ్డి, సిట్టింగ్ స్థానాన్ని తిరిగి నిలబెట్టుకునేందుకు బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఎప్పుడు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. వీరిద్దరూ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారా, లేదా అన్న చర్చ సాగుతోంది.జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక ప్రచార పర్వం వేడెక్కింది. ప్రస్తుతం ఈ ఉపఎన్నిక అటు అధికార కాంగ్రెస్‌కు, ఇటు సిట్టింగ్ స్థానం కాపాడుకొని తన బలాన్ని రుజువు చేసుకునేందుకు బీఆర్ఎస్‌కు కీలకం. అయితే, ఇప్పటి వరకు అటు సీఎం రేవంత్ రెడ్డి కానీ, ఇటు బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కానీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేదు. అయితే, మరో 20 రోజుల పాటు ఈ ఎన్నికల ప్రచారం సాగనుంది. ఇప్పటికే సీఎం రేవంత్, మాజీ సీఎం కేసీఆర్ ఈ ఎన్నికల గెలుపు వ్యూహాలపై పలు దఫాలుగా పార్టీ ముఖ్యులతో సమీక్షలు నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. అటు కాంగ్రెస్ నుండి మంత్రులు రంగంలోకి దిగి ప్రచారంలో తమదైన శైలిలో ముందుకు సాగుతుంటే, ఇటు బీఆర్ఎస్ నుండి మాజీ మంత్రులు ప్రచారంలో పాల్గొంటున్నారు. అయితే, ఇప్పటి దాకా తాజా, మాజీ సీఎంల ప్రచార షెడ్యూల్‌పై మాత్రం అటు గాంధీ భవన్ వర్గాలు, ఇటు తెలంగాణ భవన్ వర్గాలు నోరు విప్పడం లేదు.ఇప్పటి దాకా అన్ని పార్టీలు తమ పార్టీ అభ్యర్థుల ఎంపికపై ప్రధానంగా దృష్టి పెట్టాయి. బీఆర్ఎస్ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే దివంగత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత అభ్యర్థిగా ఉన్నారు. ఇక కాంగ్రెస్ నుండి నవీన్ యాదవ్, బీజేపీ నుండి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. శాసన సభ షెడ్యూల్ విడుదల నుండి నేటి వరకు అభ్యర్థి ఎంపిక, ప్రచార వ్యూహాలపై మూడు పార్టీలు దృష్టి పెట్టాయి. అభ్యర్థులు ఖరారు కావడంతో పార్టీ నేతలంతా జూబ్లీ హిల్స్ నియోజకవర్గ బాట పట్టారు.కాంగ్రెస్ నుండి మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క, వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వరరావు ప్రచారంలో పాల్గొన్నారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ లు ఇప్పటికే జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నిక ప్రచారంలో పాల్గొన్నారు. అయితే, ఇప్పటి దాకా సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచార షెడ్యూల్ మాత్రం ఖరారు కాలేదు. ఎన్నికల ప్రచారం మరో మూడు వారాలు సాగనుండడంతో, చివరి వారం రోడ్ షోలు నిర్వహించే అవకాశం ఉందని హస్తం ముఖ్య నేతలు చెబుతున్నారు.మరోవైపు, గత శాసన సభ ఎన్నికల్లో జీహెచ్ఎంసీ పరిధిలో కాంగ్రెస్‌కు అనుకున్న ఫలితాలు రాని పరిస్థితి ఉంది. అయినా, సికింద్రాబాద్ కంటోన్మెంట్




ఉపఎన్నికలో బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఈ ఉపఎన్నికలోనూ అదే ఫలితం రావచ్చని కొందరు నేతలు చెపుతుంటే, హైడ్రామా కారణంగా నగర ఓటర్లలో కాంగ్రెస్ పట్ల కొంత విముఖత ఉందని, ఇది ప్రభావం ఈ ఉపఎన్నిక ఫలితంపై చూపవచ్చని మరి కొందరు విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎం ఒకటి రెండు ప్రచార సభల్లో పాల్గొనవచ్చు లేదా పాల్గొనకపోవచ్చని చెబుతున్నారు. సీఎం ప్రచారం చేసినా జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీ గెలవకపోతే అది రాజకీయంగా ఓ మచ్చగా మిగలవచ్చని, అందుకే ఈ ఉపఎన్నిక ప్రచారానికి దూరంగా ఉండవచ్చని చెబుతున్నారు. అయితే, ఇప్పటి వరకు అలాంటి సంకేతాలు ఏవీ సీఎం నుండి రాలేదన్నది ఆయన సన్నిహితుల మాట.ఇప్పటి దాకా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో అటు కేటీఆర్, ఇటు హరీశ్ రావులే కీలకంగా వ్యవహరిస్తున్నారు. వారే మాజీ మంత్రులతో సమన్వయం చేసుకుంటూ ప్రచారం సాగిస్తున్నారు. అయితే, ఈ ఉపఎన్నికల ప్రచారంలో కేసీఆర్ అసలు పాల్గొంటారా, లేదా అన్న చర్చ సాగుతోంది. సాధారణ ఎన్నికల్లో సైతం కేసీఆర్ చివరి నిమిషంలోనే ప్రచారంలో పాల్గొనడం జరుగుతూ ఉండేది. అయితే, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉపఎన్నికలో సైతం కేసీఆర్ ప్రచారంలో పాల్గొనలేదు. ఆ ఎన్నికల్లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ సీనియర్ నేత పద్మారావ్ గౌడ్‌లే ప్రచారం నిర్వహించారు. ఆ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేశ్ విజయం సాధించారు. అయితే, ఇటీవలి పార్టీలో జరిగిన పరిణామాలు, అటు ప్రభుత్వ విచారణలు, ఆరోపణల నేపథ్యంలో కేసీఆర్ ఉపఎన్నిక ప్రచార బరిలో దిగుతారా, లేదా అన్న చర్చ సాగుతోంది. అయితే, పార్టీ ముఖ్యనేతలు మాత్రం ఒకటి రెండు ప్రచార సభలు లేదా రోడ్ షోలు నిర్వహించాలని పార్టీ అధినేతను కోరినట్లు సమాచారం. ఇప్పటి దాకా ఈ విషయంలో కేసీఆర్ ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని తెలంగాణ భవన్ వర్గాలు చెబుతున్నాయి.రాష్ట్రంలో ప్రత్యామ్నాయ బలంగా తయారవడానికి బీజేపీ ఎన్నో ఏళ్ల నుండి కృషి చేస్తోంది. ముఖ్యంగా జీహెచ్ఎంసీ పరిధిలో తన బలాన్ని పెంచుకోవాలన్నది ఆ పార్టీ వ్యూహం. అందుకు వేదికగా జూబ్లీ హిల్స్ ఉపఎన్నికలో తన సత్తా చాటేందుకు కమలం పార్టీ వ్యూహాలు రచిస్తోంది. ఆ పార్టీ కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత రాంచందర్ రావుకు ఇది తొలి పరీక్ష. ఈ ఉపఎన్నికలో సత్తా చాటాలని ఆయన భావిస్తున్నారు. అంతే కాకుండా, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జూబ్లీ హిల్స్ ఉండడంతో అక్కడి నుండి ఎంపీగా గెలిచిన కిషన్ రెడ్డి సైతం ఈ స్థానంలో కమలం పార్టీ వికసించాలని కోరుకుంటున్నారు. గతంలో ఇక్కడి నుండే పోటీ చేసి ఓడిపోయిన దీపక్ రెడ్డికి టికెట్ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలుపు బాట పట్టాలని, తద్వారా రాష్ట్రంలో బీజేపీనే ప్రత్యామ్నాయం అని చాటేందుకు కమలం నేతలు వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. ఈ దిశగా ఇప్పటికే కిషన్ రెడ్డి, రాంచందర్ రావులు ప్రచార బాట పట్టారు. మరి కొద్ది రోజుల్లో మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నట్లు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.బీజేపీ నుండి ముఖ్యనేతలు ఇప్పటికే ప్రచార బరిలో దిగగా, అధికార కాంగ్రెస్ పార్టీ నుండి సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ప్రచార తీరుతెన్నులపైనే ఇప్పుడు అందరి దృష్టి ఉంది. అటు కాంగ్రెస్ నుండి సీఎం రేవంత్, ఇటు బీఆర్ఎస్ నుండి కేసీఆర్, బీజేపీ నుండి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్ వంటి వారు ప్రచారంలోకి దిగితే మాత్రం ఈ పోటీ రసవత్తరంగా మారే అవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## మెదక్ కాంగ్రెస్ లో కలహాల కాపురం

**మెదక్ :** జహీరాబాద్ సెగ్మెంట్ రాష్ట్రంలోనే కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న నియోజకవర్గాలలో ఒకటి. మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీకి అత్యంత సన్నిహితుడిగా ఉన్న బాగారెడ్డి ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని తిరుగులేని శక్తిగా మలిచారు. ఆ తర్వాత గీతారెడ్డి ఆ పరంపరను కొనసాగిస్తూ వచ్చారు.అయితే గత కొంత కాలంగా గీతారెడ్డి వయోభారంతో నియోజకవర్గ రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. గత ఎన్నికల్లో ఆమె పోటీకి దూరంగా ఉండిపోవడంతో వికారాబాద్‌కు చెందిన మాజీ మంత్రి చంద్రశేఖ పోటీ చేసి బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్ రావు చేతిలో ఓడిపోయారు. తన ఓటమికి సెట్విన్ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డితో పాటు మరో నేత ఉజ్వల్ రెడ్డే కారణమని నియోజకవర్గ ఇంచార్జ్ చంద్రశేఖర్ ఆరోపణలు గుప్పించడంతో గ్రూపు రాజకీయాలకు తెరలేచినట్లైంది.సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి, మరో నాయకుడు ఉజ్వల్‌రెడ్డి, చంద్రశేఖర్ ముగ్గురు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారట. ఇటీవల జహీరాబాద్ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డిని చంద్రశేఖర్ సస్పెండ్ చేశాడు. అయితే ఆ సస్పెన్షన్ చెల్లదంటూ జిల్లా అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి వెంటనే ప్రకటించడం సంచలనం రేపింది.తను ముఖ్యకార్యకర్తల సమావేశం పెడితే కార్యకర్తల్ని నర్సింహారెడ్డి రాకుండా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డాడని, అందుకే సస్పెండ్ చేయాల్సి వచ్చిందని చంద్రశేఖర్ చెప్తున్నారు. నర్సింహారెడ్డి పార్టీ సీనియర్ నాయకుడు గిరిధర్ రెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉన్నాడు. ఈ పరిణామాలతో గ్రూపు రాజకీయాలు మరోసారి భగ్గుమన్నాయి.గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచే సీటుగా ఉన్న జహీరాబాద్‌లో చంద్రశేఖర్ ఓడిపోవడానికి ఆయన వ్యవహారశైలే ప్రధాన కారణమని గిరిధర్ రెడ్డి, ఉజ్వల్ రెడ్డి వర్గీయులు ఆరోపిస్తున్నారు. అయినా చంద్రశేఖర్ వ్యవహార శైలిలో ఏమాత్రం మార్పు రాలేదన్నది వారి వాదన. ఇలా మూడు గ్రూపులుగా విడిపోయి పార్టీ ప్రతిష్టను మరింత దిగజార్చుతున్నారని కార్యకర్తలు వాపోతున్నారు.

## ఉస్మానియా నూతన ఆసుపత్రి నిర్మాణం రెండేళ్లలో పూర్తి చేయాలి

-మొదటిపేజీ తరువాయి

ఇబ్బంది లేకుండా చుట్టూ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి వైద్యారోగ్య శాఖ, పోలీసు, జీహెచ్ఎంసీ, ఆర్అండ్‌బీ, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పది రోజులకోసారి సమావేశమై ఏవైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటూ పనులు వేగంగా జరిగేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## ఆవిష్కరణలు, పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ శాస్త్ర, సాంకేతిక రంగాలకు చెందిన పరిశోధన సంస్థలు, పరిశ్రమలు హైదరాబాద్‌లో స్థాపించి బీజం వేశారని అన్నారు. నాటి నుంచి బీడీఎల్, డీఆర్‌డీవో, రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ తదితర ప్రఖ్యాత సంస్థలు అభివృద్ధి చేస్తూ వస్తున్నారని చెప్పారు. ఈ క్రమంలో నగరంలో ఐఐటి, ట్రిపుల్ ఐటీ, హెచ్‌సీయూ, ఉస్మానియా యూనివర్సిటీ వంటి విద్యా సంస్థలు శాస్త్ర సాంకేతిక రంగాలకు దన్నుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఫార్మా, ఐటీ, రక్షణ వంటి అనేక రకాల క్లస్టర్స్‌లో పరిశ్రమలు ఏర్పాటయ్యాయన్నారు. అంతరిక్షరంగంలోనూ క్లస్టర్ ఏర్పాటు చేసి ఆ ఇండస్ట్రీని ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పేస్ టెక్నాలజీలో ఆవిష్కరణలు, పెట్టుబడులను ప్రోత్సహిస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జియో ప్యాక్ సీఈఓ, వ్యవస్థాపకుడు ముర్తజ కురసాని తదితరులు పాల్గొన్నారు.

## బీహార్‌కు పైసలిస్తారు.. విద్యార్థులకు లేవా?




**హైదరాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని అడిగితే విజిలెన్స్ దాడులంటూ బ్లాక్‌మెయిల్ చేస్తారా అని మండిపడ్డారు. బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం విద్యార్థుల, యాజమాన్యాల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోంది అని విమర్శలు చేశారు. హైదరాబాద్‌లోని నల్లకుంట పరిధిలోని ఉన్న శంకర్‌మఠ్‌కు బుధవారం ఉదయం బండి సంజయ్ వెళ్లారు. శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం, బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ..‘ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా బ్లాక్ మెయిల్ చేస్తే చూస్తూ ఊరుకుంటామా?. కమీషన్లు రావనే సాకుతోనే సర్కార్ పెద్దలు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడం లేదా? అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని కూడా కాలరాస్తారా?. పదేపదే ఇచ్చిన మాటను తప్పే వాళ్లను ఏమనాలి అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. బీహార్ ఎన్నికల కోసం తెలంగాణ నుంచే పైసలు పంపుతున్నారు కదా. మరి విద్యార్థుల భవిష్యత్తు కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించలేని దిన స్థితిలో ప్రభుత్వం ఉందా?. తక్షణమే బకాయిలు రూ.10 వేల కోట్లు చెల్లించాలి. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయి. విద్యార్థులు, యాజమాన్యాలతో కలిసి నిరసనలకు దిగుతాం. ఖబడ్దార్ మంత్రులను రోడ్లపై తిరగనీయబోమని హెచ్చరిస్తున్నాం. ఇదే సమయంలో కళాశాలల యజమాన్యాలు కూడా ప్రభుత్వానికి భయపడి సమ్మె విరమిస్తే అంతే సంగతులని అన్నారు. అలా చేస్తే.. భవిష్యత్తులో వారికి ఎవరూ అండగా నిలబడే పరిస్థితి ఉండదన్నారు. మరోవైపు ఆరోగ్యశ్రీ బకాయిలపైనా ప్రైవేటు ఆసుపత్రులు రోడ్డెక్కడం తథ్యమని అన్నారు. మంత్రులు ప్రతి పనికి కమీషన్లు వసూలు చేస్తున్నారని.. వచ్చిన సొమ్మును కాంగ్రెస్ హైకమాండ్‌కు కప్పం కడుతున్నారు అంటూ విమర్శలు చేశారు.

## పీక్స్‌కు చేరిన పొలిటికల్ హీట్

-మొదటిపేజీ తరువాయి

సైతం తానే స్వయంగా వెళ్లి కలసి , వారి మెప్పుపొందరాంటే పరిస్టితి అర్దం చేసుకోవచ్చు.ప్రతిపక్ష బీఆర్ ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ను కూడా నవీన్ కలిసారంటే పరిస్దితి అర్దం చేసుకోవచ్చు. ఇలా పార్టీలతో సంబంధం లేకుండా మనోడు అనిపించుకునేలా నవీన్ వ్యూహాత్మకంగా దూసుకుపోతున్నారు. గతంలో రెండు సార్లు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవం, ముఖ్యంగా ఎంఐఎం మద్దతు దండిగా ఉన్న నేపథ్యంలో గెలుపు పై గట్టి ధీమాతో ఉన్నారు నవీన్ కుమార్ యాదవ్. నామినేషన్ ముందు వరకూ శత్రువులను సైతం దగ్గర చేసుకునే ప్రయత్నం చేయడం, నామినేషన్ తరువాత ఓటర్లను ఆకర్షించేలా ప్రచారం ముమ్మరం చేయడం ద్వారా ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాధ్ చేసిన అభివృద్ధి,సానుభూతి, బీఆర్ ఎస్ బలమైన క్యాడర్ ను తట్టుకుని నవిన్ విజయం సాధిస్తారా లేదా అనేది వేచిచూడాలి.జూబ్లీహిల్స్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్ది లంకల దీపక్ రెడ్డి ఎన్నికల ప్రచారం తీరు కాంగ్రెస్ , బీఆర్ ఎస్ కు దీటుగా కొనసాగుతో?ంది. గత ప్రభుత్వాలు జూబ్లీహిల్స్ ను ఏమాత్రం అభివృద్ది చేయలేదని,బిజేపి అధికారంలోకి వస్తే ,మేం చేయబోయే అభివృద్ది రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తుందంటూ ప్రచారంలో దూసుకుపోతున్నారు దీపక్ రెడ్డి. గత ఎన్నికల సమయంలో మేము మూడవ స్దానంలో ఉన్నాం. ఇప్పుడు రెండ స్దానికి? చేరుకున్నాం. నెక్ట్స్ ఈ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో విజయమే అంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఎఐఎం ,కాంగ్రెస్ కలిసినా భయంలేదు. మాకు పదిశాతం ఓట్లు పెరిగితే చాలు గెలిచితీరుతామంటున్నారు. దేశంలో మోదీ అభివృద్ది , కిషన్ రెడ్డి నాయకత్వంతో గెలపు పక్కా అంటూ లెక్కలు చెప్పేస్తున్నారు. పోటీ బీఆర్ ఎస్ వర్సెస్ బీజేపి మద్యే ఉంది. గెలిచేది బీజేపినేని, ఓటర్లను ఆకట్టుకుంటూ ప్రచారం పీక్స్ కు తీసుకెళుతున్నారు లంకల దీపక్ రెడ్డి. అధికార కాంగ్రెస్ ను లైట్ తీసుకున్న బీజేపి అభ్యర్ది గెలుపు లెక్కలు పోలింగ్ పరీక్షలో ఫస్ట్ ర్యాంక్ తెస్తాయో , లేదో వేచిచూడాలి.

## జూబ్లీహిల్స్ పోల్స్ ఆసక్తికరం

**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం రసవత్తరంగా సాగుతుంది. ఇప్పటికే నామినేషన్లు వేసిన ప్రధాన పార్టీల అభ్యర్థులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఇంకా మూడేళ్లు సమయం ఉండటంతో తాము ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ప్రజల వద్దకు వెళుతున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్, బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత, బీజేపీ అభ్యర్థిగా దీపక్ రెడ్డిలు పోటీ చేస్తున్నారు. అయితే ఈ ఉప ఎన్నికల్లో గెలుపు రెండు పార్టీలకు ఎక్కువ అవసరంగా కనిపిస్తుంది. ప్రధానంగా అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ లకు ఈ గెలుపు అవసరం అని ఆ మేరకు నాయకులు శక్తివంచన లేకుండా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.... బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం కావడంతో ఉప ఎన్నికల్లోనూ తమ స్థానాన్ని నిలబెట్టుకోవాలని ఆ పార్టీ ప్రయత్నిస్తుంది. అందుకే మరణించిన మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను అభ్యర్థిగా ఎంపిక చేసింది. ఈ ఉప ఎన్నికల్లో గెలుపు లభించకపోతే తాము ప్రభుత్వం చేసే ఆరోపణలకు విలువ ఉండదని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ నే కోరుకుంటున్నారన్న సంకేతాలు వెళతాయని భావించి అది కొంత వేగంగానే ప్రచారాన్ని నిర్వహిస్తుంది. బాకీ కార్డులను ఇంటింటికీ పంపిణీ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందంటూ వివరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతున్నారు.

# సంపాదకీయం

## బీసీ రిజర్వేషన్లపై రాజకీయ సంకల్పం ఏదీ?

కొందరు మనసులో అనుకున్నదీ, మరికొందరు బయటికి అన్నదే జరిగింది. ఇరుపక్షాల వాదనలూ విన్న తెలంగాణ ఉన్నత న్యాయస్థానం స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు 42 శాతం స్థానాలు కేటాయిస్తూ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు అమలుపై తాత్కాలిక నిషేధం విధించి, ఆ వ్యాజ్యాన్ని ఆరు వారాల తర్వాత వింటామంది. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన నోటిఫికేషన్ కూడా తాత్కాలికంగా నిలిపి వేసింది. ఈ తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన వ్యాజ్యాన్ని సర్వోన్నత న్యాయస్థానం కూడా కొట్టివేసింది. ఐతే, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం రాతపూర్వక మధ్యంతర ఉత్తర్వులు రాకుండానే, రాజకీయ పక్షాల మధ్య అమీతుమీ మొదలైంది. ప్రస్తుతానికి సర్వోన్నత న్యాయస్థానం రాష్ట్ర ప్రభుత్వ వ్యాజ్యాన్ని విచారణకు స్వీకరించడానికి నిరాకరించింది, తక్షణ కర్తవ్యంగా ప్రభుత్వం 25% కేటాయింపులతోటే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి, కావాలనుకుంటే న్యాయస్థానాలలో పోరాటం కొనసాగించవచ్చు. అధికార పక్షం, మంత్రులు తమ ప్రకటనలలో ప్రధాన ప్రతిపక్షాలైన భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి 42 శాతం రిజర్వేషన్ రాకుండా అడ్డుకున్నాయన్నారు. ఆరు గ్యారంటీలు మాదిరిగానే కాంగ్రెస్ 42 శాతం బీసీ రిజర్వేషన్‌పై డ్రామాలాడుతున్నదని, కాంగ్రెస్, బీజేపీ కలిసి బీసీలను మోసం చేస్తున్నారని, బీఆర్ఎస్ విమర్శ. జీవో సంఖ్య- 9 అమలు ఉన్నత న్యాయస్థానం తాత్కాలికంగా నిలిపి వేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని బీజేపీ అభియోగం. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉండడంతోనే రిజర్వేషన్లు అమలు కావడం లేదని సీపీఎం ఆరోపణ. ప్రస్తుతానికి సర్వోన్నత న్యాయస్థానం రాష్ట్ర ప్రభుత్వ వ్యాజ్యాన్ని విచారణకు స్వీకరించడానికి నిరాకరించింది, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. 1992లో ఇందిరా సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (మండల్ కేసు)లో సుప్రీంకోర్టు అసాధారణ పరిస్థితుల్లో తప్ప దేశంలో రిజర్వేషన్లు 50 శాతం దాటరాదని తేల్చి చెప్పింది. దీంతో అప్పటి వరకు 69 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తోన్న తమిళనాడు ప్రభుత్వానికి చుక్కెదురైంది. మేల్కొన్న ప్రభుత్వం రాష్ట్రంలోని విద్య, ఉద్యోగా ల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు 69 శాతం రిజర్వేషన్లు యథావిధిగా అమలు చేసేందుకు 1994లో ప్రత్యేక చట్టం చేసింది. అదే సంవత్సరం కేంద్రం 76వ రాజ్యాంగ సవరణ చేసి, ఆ చట్టాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్పించడంలో సఫలమైంది. ఈ షెడ్యూల్‌లో చేరిన చట్టాలపై న్యాయస్థానాల సమీక్ష కుదరదు. వెనుకబడిన తరగతులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం స్థానాలు కేటాయించడానికి ఉద్దేశించిన బిల్లు శాసనసభలోని అన్ని రాజకీయ పక్షాలు ఆమోదించాయి. తగువంతా ఇందుకు ఖ్యాతి ఎవరి ఖాతాలో వేసుకోవాలన్నదే. ప్రజా క్షేమమే పరమావధి అనుకున్న సందర్భంలో అట్లాంటి అహంభావపూరిత ఆలోచన సరికాదు. మనం రెండు ముఖ్యమైన విషయాలు మరచిపోరాదు. ఉన్నత న్యా యస్థానం మధ్యంతర ఉత్తర్వుల ద్వారా వెనకబడిన తరగతులకు స్థానిక సంస్థలలో కేటాయింపులు నిలుపుదల చేయలేదు. ఎన్నికల నిర్వహణలో జోక్యం కలగజేసుకోలేదు. కేవలం ఆ కేటాయింపుల శాతాన్ని 25కు కుదించింది. కావాలనుకుంటే రాష్ట్ర ప్రభుత్వం పాత కేటాయింపుల ప్రకారం ఎన్నికలకు వెళ్లవచ్చని సూచించింది. సర్వో న్నత న్యాయస్థానం కూడా ఇదే అభిప్రాయం వ్యక్తపరచింది. ఇప్పటికైనా మించి పోయింది లేదు. ప్రధాన రాజకీయ పక్షాలన్నీ స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల వారికి 42 శాతం కేటాయింపులకి అనుకూలమే కాబట్టి, తాము అభ్యర్థులను ప్రకటించే సమయంలోనే వెనుకబడిన తరగతులకు 42% కేటాయించవచ్చు. అలాచేయడం వలన న్యాయస్థానం విధించిన గడువు లోగా ఎన్నికల నిర్వహణ సుగమవుతుంది. ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల వివిధ పథకాలకు కేంద్రం నుంచి రావా ల్సిన నిధులకు కోతపడే ప్రమాదం తప్పుతుంది. ఇప్పటికే, ఈ కారణంగా ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన నిధులు ఆగిపోయాయి. అంతేకాదు. 'తొందరపడి ఒక కోయిల ముందే కూసినట్టు', స్థానిక సంస్థల ఎన్నికల విషయం ఉన్నత న్యాయస్థానం ముందుండగానే, నోటిఫికేషన్ జారీ చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఒడ్డున పడేసినట్టవుతుంది. ఇక్కడో పిట్ట కథ చెప్పాలని ఉంది. కృష్ణార్జునులు మారు వేషాలతో ధర్మరాజు దగ్గరికి వెళ్లి, ఏదో కార్యం నిమిత్తం ఎండిన చందనపు కలప కావాలన్నారంట. కొన్ని రోజు లుగా నిరంతరం కురుస్తున్న వానల వల్ల సేవకులు ఎంత వెతికినా అలాంటి కలప లభ్యం కాలేదు. దాంతో వారిని మన్నించమని కోరి, వర్షం ఆగిన తర్వాత ఆ కలప పంపుతానన్నాడు యుధిష్టిరుడు. బావ మరుదులు ఈసారి కర్ణుడు దగ్గరికి వెళ్లారు. అంతా వెనకటి కథే. కానీ చివరనో మలుపు. కర్ణుడు బాణాలు ప్రయోగించి, తన ఇంటి ద్వారాల నుండి, కిటికీల నుండి కలపను సేకరించి వారికిచ్చాడట. తక్షణ కర్తవ్యంగా ప్రభుత్వం 25% కేటాయింపులతోటే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి, కావాలనుకుంటే న్యాయస్థానాలలో పోరాటం కొనసాగించవచ్చు. సెప్టెంబర్, 2023 లోనే పార్లమెంట్ ఆమోదం పొందిన మహిళలకు చట్ట సభలలో స్థానాల కేటాయిపు బిల్లు, అమలులోకి రాబోతున్నది 2029 ఎన్నికల నుండే కదా.

# బహుముఖ ప్రజ్ఞాశాలి న్యాయపతి కామేశ్వరి

న్యాయపతి కామేశ్వరి, రాఘవరావుల గురించి ఈ తరం వారికి ఎక్కువగా తెలియక పోవచ్చు. రేడియో ప్రధాన ప్రసార సాధనంగా, తెలుగు ప్రజల నిత్య జీవితాలతో పెనవేసుకు పోయిన రోజులలో రేడియో 'అక్కయ్య, అన్నయ్య'లుగా ప్రసిద్ధులైన వారిద్దరు, ఆంధ్ర బాలానంద సంఘం పేరుతో 1939-40 నుండి 1955-56 ప్రాంతం వరకు మద్రాసు, ఆ తరువాత హైదరాబాదు నుండి తెలుగులో బాలల సాహిత్యానికి చేసిన కృషి అనన్య సామాన్యం. ప్రత్యేకంగా వాళ్లిద్దరు కలిసి చేసిన రేడియో కార్యక్రమాలు కొన్ని అజామరాలుగా నిలిచి పోయాయి. వారు రాసి కొంత వరకు బాణీలు కట్టిన కొన్ని పాటలు కంప్యూటర్.ఎం.వి సంస్థ ద్వారా రికార్డులుగా వెలువడ్డాయి. రేడియో అక్కయ్యగా పేరుపొందిన న్యాయపతి కామేశ్వరి (1908 - 1980) విజయ నగరంలోని 1908లో పండితుల, విద్వాంసుల కుటుంబంలో జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం తరువాత విశాఖపట్నం లోని క్వీన్ మేరీ బాలికల ఉన్నత పాఠశాలలో చదివారు. తిరిగి విజయనగరం మహారాజా కళాశాలలో డిగ్రీ 1932లో పూర్తిచేశారు. ఆ కాలంలో బి.ఎ. ఉత్తీర్ణులైన మొట్టమొదటి మహిళ ఆమే. తరువాత కొంతకాలం నూజివీడు ఎస్టేటులో కపిలేశ్వరపురం జమిందారిణి జగదీశ్వరమ్మలు ఇంగ్లీషు నేర్పారు. 1934లో న్యాయపతి రాఘవరావును వివాహం చేసుకున్నారు. తరువాత 1937లో మద్రాసులోని వెల్లింగ్టన్ టీచర్ ట్రైనింగ్ కాలేజీ లో ఉపాధ్యాయ శిక్షణ (ఎల్.టి.) పూర్తిచేశారు. ఇద్దరి అభిప్రాయాలు కలియడంతో భర్తకుతోడుగా, చెన్నై రేడియో కార్యక్రమాలలోను, బాల పత్రిక నిర్వహణలోను ఆమె చురుగ్గా పాల్గొన్నారు. చెన్నై ఆకాశవాణి కేంద్రం వారు ఆటవిడుపు పేరుతో పిల్లల కార్యక్రమ నిర్వహణ చేపట్టి, ఆ కార్యక్రమ నిర్వహణ బాధ్యలను న్యాయపతి దంపతులకు అప్పగించారు. ఆ విధంగా ఆమె రేడియో అక్కయ్యగా స్థిర పడి పోయారు. రాఘవరావు ఈమెతో పాటుగా రేడియో కార్యక్రమాన్ని నిర్వహిస్తూం డటంతో, ఆయనకు రేడియో అన్నయ్యగా పేరొచ్చింది. తరువాత ఈ కార్యక్రమం బాలానందంగా రూపాంతరం చెంది ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం ద్వారా పలు సంవత్సరాలు వారిద్దరిచే నిర్వహించడం జరిగింది. ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో న్యాయపతి కామేశ్వరి స్త్రీల కార్యక్రమాలకు ప్రయోక్తగా పని చేసేవారు. ఆకాశవాణి హైదరాబాద్ లో పనిచేస్తున్న కామేశ్వరి రేడియోకు అటు పత్రికలకు, రంగస్థలానికి అనేక నాటికలు, కథలు, గేయాలు రాసేవారు. చాలా మంది బాలలను నటులగా, కళాకారులుగా తీర్చిదిద్దారు. అనేక పల్లె ప్రాంతాలలో రేడియో మహిళా మండలలు ఏర్పాటు కావడానికి కృషి చేశారు. పేద మధ్య తరగతి మహిళల అభ్యున్నతికి పాటుపడిన స్త్రీ న్యాయపతి కామేశ్వరి. ఆనాటి కేంద్ర ప్రసారశాఖ మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ ప్రశంసలను కూడా ఈమె అందుకున్నారు. బొమ్మల కొలువులు ఉత్సవాలు విహార యాత్రలు నిర్వహించే వారు. సామాజిక స్పృహ కలిగించేవిగా ఉండే ఆమె రచనలలో సహజత్వం ఉట్టిపడేలా ఉండి, సజీవ రూపాలుగా రూపు దిద్దు కున్నవి. కథలు బాలలకు సులభంగా అర్థమై పోతాయి. ఈమె రాసిన కథల్లో " అనగనగా ఆకలి కథ, ఇల్లు ఇరకాటం, ఆ చంద్రం, దోమ కోతి, తాత అవ్వ కథ, అమ్మమ్మ బహుమానం, " కోతి చేష్టలు", నాలుగు ఏనుగుల కథలు ముఖ్యమైనవి. కామేశ్వరి వ్రాసే నాటికలలో ఉన్న పాత్రలు అన్నీ ఆడపిల్లల పాత్రలే ! పిల్లలను చేరదీసి మంచి అలవాట్లు ఏవో, చెడు అలవాట్లు ఏవో కామేశ్వరి విడ మరిచి చెప్పేవారు. ఆంధ్ర బాలానంద సంఘం కార్యక్ర మాల కోసం తన సొంత భవనాన్ని దారాదత్తం చేశారు. కామేశ్వరి ఆశయాల మేరకు మర్రి చెన్నారెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఆంధ్ర రాష్ట్రంలో జవహర్ బాల భవన్ ఏర్పాటు చేశారు. మండలి వెంకట కృష్ణారావు విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు కామేశ్వరరావు కోరిక మేరకు ఆంధ్ర ప్రదేశ్ బాలల అకాడమీ స్థాపన జరిగింది. 1975లో తొలి అంతర్జాతీయ తెలుగు మహాసభలు జరిగిన సందర్భంగా బాల సాహిత్యానికి చేసిన సేవలకు గాను ఆమెను ఘనంగా సత్కరించడమే గాక 1978లో "బాలబంధు" బిరుదుతో ఆంధ్ర ప్రదేశ్ బాలల అకాడమీ వారు సత్కరించారు. 1981లో కామేశ్వరి రచనలను అన్నింటినీ కలిపి " భోగి పళ్ళు " అనే సంకలనంగా తెచ్చారు. బాలానంద మహోద్యమానికి భర్త న్యాయపతి రాఘవ రావుకు సర్వవిధాలా సహకరిం చిన కామేశ్వరి తన 72వ ఏట 1980 అక్టోబర్ 23వ తేదీన ఈ లోకం వదిలి వెళ్లారు.


# అకాల మృత్యుహరుడు ధర్మపురి యముడు



'భూషణవికాస శ్రీధర్మ పుర నివాస దుష్ట సంహార నరసింహ దురితదూర" అనే మకుటంతో భక్తాగ్రేసరులు శేషప్ప రాసిన నరసింహ శతక పద్యాల మాధుర్యాన్ని ఆస్వాదించని, తెలుగువారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. భారతీయ ప్రాచీన ఆర్ష విద్యా సభ్యతా సంస్కృతులకు పట్టు కొమ్మగా, హైందవ సనాతన సంప్రదాయాలకు నెలవుగా, అనాది కాలంగా హైందవ ధర్మ ప్రచారం కేంద్ర బిందువుగా, పవిత్ర గోదావరి నదీ తీరాన వెలసి, ఆస్తిక ప్రపంచానికి వరదాయిగా, భక్తి ముక్తి ప్రదాయినిగా విరాజిల్లుతున్నది సుప్రసిద్ధ గోదావరి తీరస్థ తీర్థమైన ప్రాచీన ధర్మపురి క్షేత్రం. తెలుగునేలపై సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా, దక్షిణ కాశీగా, నవ నారసింహ క్షేత్రాలలో ఉత్కృష్టమైనదిగా, హరి హర క్షేత్రంగా, పౌరాణిక, ఐతిహాసిక చారిత్రక ప్రాధాన్యతను సంతరించు కున్నది క్షేత్ర రాజ్యం. బ్రహ్మాండ, స్కందాది పురాణాలలో, ధర్మపురి క్షేత్ర ప్రాశస్త్యం నిక్షిప్తమై ఉంది. ఈ క్షేత్ర దేవస్థాన అంతర్గతంగా ఉన్న యమధర్మరాజు మందిరం, విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. భారతావనిలోనే అరుదుగా, అపురూపంగా, క్షేత్రంలో వెలసిన "యమధర్మరాజును దర్శిస్తే", "యమపురి" ఉండబోదని ప్రతీతి. హిరణ్యకశిపుని సంహరించిన అనంతరం ఉగ్ర నరసింహ స్వామిని శాంతింప చేసేందుకు, బ్రహ్మాది దేవతలు పుణ్య తీర్థం, పవిత్ర క్షేత్రము అయిన ధర్మపురిలో తపో, యజ్ఞ, ధ్యానం ఆది సత్కర్మలను ఒనరించి నట్లు స్థల పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. ఒకానొక సమయాన యమధర్మరాజు, తన లోకమునందు అనేక శారీరక బాధలను అనుభవించుచున్న పాపులను గాంచి, నిట్టూర్పులు విడిచి, తనలో తాను విచారిం చెను. పుణ్యాత్ములను దర్శించిన చో పుణ్యము, పాపాత్ములను చూచినచో పాపమే లభించునని, నిత్యము పాపులను దర్శించుట వల్ల, తనకు పాప సంచయమే కలుగుతున్నదని, తనయందు స్వయంకృత పాపం అనునది ఏమాత్రము లేకున్ననూ, పాపుల నిత్య దర్శనంతో మనశ్శాంతి కలగడం లేదని తలంచి, మనశ్శాంతిని పొందుటకు పుణ్యక్షేత్ర దర్శన ప్రయానొమ్ముఖుడై, సమస్త క్షేత్రములను తిరిగెను. చివరకు ధర్మపురికి రాగా ఈ క్షేత్రమున గోదావరి నది స్నానము ఆచరించ గానే, యమునకు మనశ్శాంతి కలిగెనని, పాపాత్ముల దర్శన దోషములు తొలగెగని, బ్రహ్మాండం, స్కాంద పురాణాంతర్గత "ధర్మపురి క్షేత్ర మహాత్మ్యం" ఆధారంగా నైమిశారణ్యంలో సూత పౌరాణికుడు, శౌనకాది మహర్షులకు వివరించినట్లు నారదుడు పృథు మహారాజుకు క్షేత్ర మహిమను తెలిపినట్లు వివరించ బడింది. యమధర్మరాజు నరసింహుని మందిరానికి ఏగి, చేసిన పూజలకు ప్రసన్నుడైన నరసింహుడు, యమధర్మరాజును తన సన్నిధిలో నివసించమని తెలిపెనని పురాణాల ఆధారం. యముడు గోదావరిలో స్నానమాచరించిన స్థలమునకు "యమ కుండము" అని పేరు కలిగినట్లు, అచట స్నానమాచరించి, నరసింహుని పూజించు వారికి యమ లోక బాధలు కలుగకుండా ఉండు న్నట్లు, సర్వ పాప విముక్తి కలుగునట్లు, నరసింహుడు వరం ఇచ్చినట్లు, యమ ధర్మరాజు తన అంశ రూపమును, నరసింహ మందిర పురో భాగమున నిలిపెనని, పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. దేవస్థానంలో యోగానంద నరసింహ ప్రధానాలయం ముందు భాగాన, ఉంది యమ ధర్మ రాజ మందిరం. కోరలతో, యమ దండాన్ని ధరించిన భీకరాకార ఆరు అడుగుల భారీ విగ్రహం ఇందుంది. "దక్షిణాదిభి ముఖీ గంగా, యత్ర దేవో నృకేసరి, తత్ర శ్రీర్విజయోర్భూతి: కాశ్య యశ్వత గుణం భవేత్", అని అని దక్షిణ అభి ముఖియై ప్రవహిస్తున్న గోదావరి తీరస్థమైన, ధర్మపురి క్షేత్రం విశిష్టతను కలిగి ఉన్నది. వేరే ఎక్కడ కాన రాని విధంగా, ధర్మపురి క్షేత్రం వద్ద గోదావరి దక్షిణ వాహినిగా ప్రవహిస్తు న్నది. అష్టదిక్పాలకులలో ఒకరైన యముడు, దక్షిణ దిశకు అధిపతి. అంతేకాక గ్రహాల దృష్ట్యా, కుజుడు దక్షిణ దిశకు అధిపతి. కుజ గ్రహానికి మూలాధిపతి నరసింహుడు అని పరాశరుడు బృహత్ పరాశర హోరా శాస్త్రం నందు నుడివి ఉన్నాడు. కనుక ధర్మపురిలో దక్షిణ వాహినిగా ఉన్న గౌతమి యందు దక్షిణాభిముఖులై, స్నానాలు ఆచరిస్తే నరసింహుని దర్శిస్తే, నరక బాధలు ఉండవని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న ధర్మపురిలో వెలసిన యమ ధర్మరాజును దర్శించే భక్తుల సంఖ్య, నానాటికీ అధికమ వుతున్నది. ఇటీవల సంభవిస్తున్న అనూహ్య ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా, అకాల మృత్యు నివారణకై అధర్వణ వేదంలో పేర్కొనబడిన "ఆయుష్య సూక్తం" ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే భరణి నక్షత్రం, చతుర్దశి తదితర ప్రత్యేక దినాలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గురు వారం యమ ద్వితీయ సంధర్భంగా, అభిషేకం, ఆయుష్య సూక్తం, యమ సూక్త మంత్రం, పురుష సూక్తం, శ్రీసూక్తం, జ్వర హర స్తోత్ర పఠనాలు, రోగ నివారణ సూక్తాలు పూజలు, యమాష్టకాది నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

# వ్యంగ్య చిత్రకారులలో సాటి లేని మేటి

కార్టూన్ రంగ చరిత్రలో అనేక పాత్రలు సృష్టించ బడినా, ఆర్.కె.లక్ష్మణ్ సృష్టించిన సామాన్య మానవుడు (కామన్ మాన్) అనితర సాధ్యమైన ప్రాచుర్యం పొందడం విశేషం. లక్ష్మణ్ వేసిన దాదాపు అన్ని రాజకీయ వ్యంగ్య చిత్రాలలో కూడా ఆయన విశేష ఊహా చిత్రమైన సామాన్య మానవుడు దర్శనమిస్తాడు. బట్టతల, కళ్ళజోడు, గళ్ళకోటుతో ఉండే వ్యక్తి ప్రధానమంత్రి కార్యాలయం నుండి, గ్రామ కార్యాలయం వరకూ అన్ని చోట్ల దర్శనమిస్తూ, అక్కడ జరుగుతున్న విచిత్ర విషయాలకు సాక్షిగా నిలుస్తూ, చక్కటి హావ భావ ప్రకటన మాత్రమే చేస్తూ, ఎన్నడూ ఒక్క మాటకూడ మాట్లాడక పోవడం గమనార్హం. ఈ సామాన్య వ్యక్తి కార్టూన్ పాత్ర ఎంత ప్రసిద్ధి చెందిందంటే, ముంబాయిలో వర్లీ సముద్ర తీరంలో, సామాన్య వ్యక్తికి ఒక లోహ విగ్రహం ప్రతిష్ఠించారు. భారతదేశంలో ఒక కార్టూన్ పాత్రకు ఒక విగ్రహం ఉండటం ఇదొక్కచోట మాత్రమే కావడం విశేషాల్లోకి విశేషం. ఆర్.కె.లక్ష్మణ్ గా లబ్ధప్రతిష్టులైన రాశిపురం కృష్ణస్వామి అయ్యర్ లక్ష్మణ్ (అక్టోబర్ 23 1924 - జనవరి 26 2015) భారత దేశంలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న వ్యంగ్య చిత్రకారులలో ఒకరు. ముంబాయి నుండి ప్రచురించ బడే ఆంగ్ల దిన పత్రిక టైమ్స్ ఆఫ్ ఇండియా లో ప్రతిరోజూ వ్యంగ్య చిత్రాలు వేస్తూ ఉండేవారు. కొన్ని దశాబ్దాలనుండి ఒకే వార్తా పత్రికలో పనిచేస్తూ, తన కార్టూన్లకు ఒక ప్రత్యేకతను సంతరించు కున్నారు. ఆయన ముఖ్యంగా రాజకీయ వ్యంగ్య చిత్రాలను వేస్తూ ఉండేవారు. లక్ష్మణ్ సృష్టించిన సామాన్య వ్యక్తి పాత్ర కార్టూన్ల చరిత్రలో అత్యంత పేరు తెచ్చుకున్న పాత్ర. రాజకీయ కార్టూన్లు వేసి భారత దేశంలో ఉన్న రాజకీయ నాయకులందరినీ ఆటపట్టించి, వారిమీద సద్విమర్శలు చేసి రాజకీయ రంగాన్ని సరైన పంథాలో నడిపించటానికి తనవంతు కృషి చేసిన ఘనత ఆయనకే దక్కింది. లక్ష్మన్ అంటే, రాజకీయ నాయకులందరికీ గౌరవం, అంతకుమించి



ఎనలేని ప్రేమ. 2003లో తీవ్ర అస్వస్థులై ఆసుపత్రిపాలైనప్పుడు, దేశంలోని హేమాహేమీలందరూ ఆయన ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు ఆదుర్దాతో తెలుసు కోవడమే కీఆకుండా, ఉపరాష్ట్రపతి భైరవ్ సింగ్ షేకావత్ తో సహా చాలా మంది ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించారు. ఆర్కే లక్ష్మణ్ మైసూర్ నగరంలో ఒక తమిళ కుటుంబంలో జన్మించారు. తండ్రి పాఠశాల ప్రధానోపాధ్యయులు. లక్ష్మణ్ ఆరుగురు సంతానంలో చిన్నవాడు. ఆయన అన్నలలో ఒకరైన ఆర్.కె. నారాయణ్ మాల్గుడి డేస్ కథలు రచించిన ప్రముఖ ఆంగ్ల రచయిత కావడం యాదృచ్ఛికం. చిన్నతన నుండి లక్ష్మణ్ కు బొమ్మల పుస్తకాలు చూసే అలవాటు ఉండేది. ఆంగ్ల పత్రికలైన స్ట్రాండ్, పంచ్, బైస్టాండర్, వైడ్-వరల్డ్, టిట్ బిట్స్ వంటి బొమ్మల కార్టూన్ పుస్తకాలను, తాను చదవటం నేర్వకముందే చూసేవాడు. బొమ్మల పుస్తకాలు చూస్తూ, మెల్లిగా గీతలు గీస్తూ బొమ్మలు వెయ్యటం మొదలు పెట్టారు. నేల మీద, గోడల మీద, తలుపుల మీద, ఎక్కడ పడితే అక్కడ రకరకాల బొమ్మలు వేసేవారు. తన ఉపాధ్యాయులనూ వదలక వాటి చిత్రాలుకూడ వేసారు. తాను వేసిన బోధి వృక్షం ఆకు బొమ్మను టీచర్లు కూడా మెచ్చుకున్నప్పుడు తానొక చిత్రకారుడిగా తయారయ్యే అవకాశం ఉన్నదని భావించారు. ఉన్నత పాఠశాల తరువాత, లక్ష్మణ్ బొంబాయి (ఇప్పటి ముంబాయి) లోని జె.జె ఇన్స్టిట్యూట్ ఆఫ్ అప్లైడ్ ఆర్ట్ లో చేరి బొమ్మలు వేయటం నేరుకోవటానికి, తన దరఖాస్తు చేశారు. కాని, ఆ పాఠశాల ప్రధాన అధికారి, అటువంటి బొమ్మలు వేసేవాడు తమ స్కూలులో విద్యార్థిగా ఉండ తగడు అని చేర్చుకోలేదని చెపుతారు. అయితే లక్ష్మణ్ ఆ తర్వాత అదే పాఠశాల... ఏ పాఠశాలలో బొమ్మలు వేయటం నేర్చుకోవటానికి ప్రవేశం లభించలేదో, దాని పక్కనే ఉన్న ప్రముఖ ఆంగ్ల దినపత్రికలో కొన్ని దశాబ్దాల పాటు వారి కార్టూనిస్ట్‌గా ఉండి ప్రపంచ వ్యాప్తంగా పేరు తెచ్చుకోవటం ఆయన అకుంఠిత దీక్షకు నిదర్శనం. చివరకు మైసూర్ విశ్వవిద్యాలయం నుండి బి.ఎ. చదివి పట్ట భద్రుడయి, చదువు కొనసాగిస్తూనే బొమ్మలు వేస్తూ , ఫ్రీలాన్స్ (స్వతంత్ర) చిత్రకారునిగా కొనసాగారు. ఆ కాలంలోనే "స్వరాజ్య" అన్న పత్రికలో కార్టూన్లు వేశారు. అలాగే, నారద అనే కార్టూన్ సినిమాకు కూడా బొమ్మలు వేశారు.

# పేదవారికి అందుబాటులో దుర్గం హాస్పటల్







పరకాల నియోజకవర్గం, కదారి శ్రీనివాస్ (శుభోదయం న్యూస్):

డాక్టర్ డి వెంకటేష్ ఎండి ఫిజీషియన్ ఎంజీఎం అసిస్టెంట్ ప్రొఫెసర్. అన్ని రకాల క్రిటికల్ కేర్. పేషంట్లకి. ఎలాంటి ఇబ్బంది లేకుండా. మన ఇంటి వైద్యుడు లాగా. వైద్యము అందించగలరు. అందరూ. ఇలాంటి వైద్య సేవలు. వినియోగించుకోవాలని.

కోరుకుంటున్నారు. ఇప్పుడు వైద్యం కమర్షియల్ అయింది. కాబట్టి. ఇలాంటి డాక్టర్ గారిని. పేద ప్రజలందరూ. ఈ వైద్య సేవలు. వినియోగించుకోగలరు. ఇప్పుడు ఉన్న కార్పొరేట్ హాస్పిటల్స్. పేద ప్రజలను. భయభ్రాంతులకు గురిచేసి. లక్షలు వసూలు చేస్తున్నారు. కార్పొరేట్ హాస్పిటల్ కి పులిస్టాప్ పెట్టండి. వైద్యం కోసమే మధ్యతరగతి వాళ్లు ఆర్థికంగా వెనకబడి పోతున్నారు. భారతదేశంలో ఎన్నో. మొహం మార్లు వచ్చినాయి. అన్ని సాధారణంగానే వెళ్ళి పోయినాయి. కరోనా వ్యాక్సిన్ తీసుకున్నోళ్లు చనిపోయిందు కానీ కరోనా వ్యాక్సిన్ తీసుకోని వారు చనిపోలేదు. మనో ధైర్యంగా ఉండండి. ధైర్యం గొప్పది.

# కొమురం భీమ్ ఆశయాలను సాధించాలి

**ఐక్య విద్యార్థి సంఘం**

మంచిర్యాల జిల్లా,(శుభోదయం న్యూస్):



కొమురం భీమ్ జయంతి సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎస్టీ బాలుర వసతి గృహంలో కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించటం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమంలో గిరిజనుల పోరాటాల స్థానం ఎంతో కీలకమైనదాని, ఆదివాసీల ఉత్కంఠ, ప్రగతి కోసం చేసిన పోరాటాలు, కొన్ని శతాబ్దాల కాలం గడిచినా, అధికారిక చరిత్రలో ఎక్కువగా చోటు పొందలేకపోయాయని, అయితే, తెలంగాణలో కొమరం భీమ్ జీవితం, అతని తత్వం, ఆయన నినాదం, ఈ గిరిజనుల పోరాటానికి శాశ్వత చిహ్నంగా నిలిచిందాని, ఆయన మాటల్లో "జల్, జంగిల్, జమీన్" అనే మాటలు గిరిజనుల హక్కుల, స్వాభిమానాన్ని ప్రతిబింబిస్తాయి,1901 లో అక్టోబర్ 22 రోజున ఆదిలాబాద్ జిల్లా (ప్రస్తుత కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా) లోని సంకెపల్లి గ్రామం లో గోండు తెగకు చెందిన తండ్రి కొమరం చిన్నూ, తల్లి సొంబాయి దంపతులకి కొమరం భీమ్ జన్మించాడని, అతని బాల్యం పేదరికం, సామాజిక అన్యాయంతో నిండిందని, తన కుటుంబం, ఇతర గిరిజనులు నిరంతర అణచివేతకు గురవుతుండగా, భీమ్ ఈ అసహ్యమైన పరిస్థితుల్ని ఎదుర్కొనసాగాడని, నిజాం పాలనలో అడవి అధికారులు, జమీందార్లు గిరిజనులపై తీవ్ర పీడన కొనసాగించారని, అధికారుల వలన తండ్రి మరణం భీమ్ మనసులో తిరుగుబాటు ఆవేశాన్ని రగిలించి, అక్కడి నుంచే ఆయన ప్రజా పోరాటం ప్రారంభమైంది అని అన్నారు. అంతే కాకుండా భీమ్ జీవితం ఈ కాలంలో ప్రతి యువతకు మార్గదర్శకం కావాలని, మనం పర్యావరణ మార్పులతో, మౌలిక హక్కుల లేమితో బాధపడుతున్న ఈ కాలంలో, కొమరం భీమ్ నినాదం మరింత ప్రాసంగికంగా మారిందనీ,ఆయన పోరాటం కేవలం గిరిజనుల హక్కుల కోసం మాత్రమే కాదాని, మన అందరి భవిష్యత్తు కోసం. "జల్, జంగిల్, జమీన్" అనే నినాదం నేటి యువతకు మార్గదర్శకం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి శ్రీనివాస్ విద్యార్థి జేఏసీ చైర్మన్, చేరాల వంశీ బీసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు, రేగుంట క్రాంతికుమార్ టీవీఎస్ జిల్లా అధ్యక్షుడు, వడ్లకొండ సంజయ్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకన్న స్వామి రథోత్సవానికి హాజరైన బిఆర్ఎస్ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్):



బుదవారం గద్వాల నియోజకవర్గం కె.టీ.దొడ్డి మండల పరిధిలోని శ్రీశ్రీశ్రీపాగుంట లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా రథోత్సవంలో పాల్గొని,ప్రత్యేక పూజలు చేశారు.. అంతక ముందు,శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి,స్వామివారి ఆశీస్సులను పొందారు.... అదే విధంగా, బాసు హనుమంతు నాయుడు గారిని ఆలయ అర్చకులు శాలువతో సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పాగుంట శ్రీ లక్ష్మి వెంకటేశ్వర ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో చక్రధర్ రావు,అమరావాయి కృష్ణారెడ్డి బీచుపల్లి రాజారెడ్డి,వెంకటేష్ నాయుడు,శ్రీనివాస్ గౌడ్,అల్లాపాడు ప్రతాప్, సి.కె.రంగన్న మోనేష్ కొత్తపల్లి వెంకటేశ్వర రెడ్డి,ఎస్.రాము నాయుడు,గాజుల కృష్ణారెడ్డి,రాయపురం వీరేష్ వెంకటేష్ యాదవ్,గోవిందు లక్ష్మీరెడ్డి వెంకటేష్ మహదేవప్ప నక్కరవి నరసింహులు ప్రహ్లాదు ఆంజనేయులు,రవి,కృష్ణ,నాగరాజు,గోవిందు,మోహన్,శివ,మరియు గ్రామ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

## డింపి ఐటిఐ యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ అభిరామ్.**

మంచిర్యాల జిల్లా, (శుభోదయం న్యూస్):




జిల్లా కేంద్రంలోని డింపి ఐటిఐ కళాశాల విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నాడని జిల్లా కన్వీనర్ రమేష్ గారికి ఏఐఎస్ఎఫ్ మంచిర్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ బచ్చలి అభిరామ్ మాట్లాడుతూ మంచిర్యాలజిల్లా కేంద్రంలోని డింపి ఐటిఐ కళాశాల యాజమాన్యం పేద మధ్యతరగతి విద్యార్థులకు మాయ మాటలు చెప్పి అడ్మిషన్లు చేసుకుని విద్యార్థి సంస్థ యాజమాని మనోహర్ విద్యార్థుల నుండి ఫీజు వసూలు చేసి సర్టిఫికెట్స్ ఇవ్వకుండా మానసికంగా వేధిస్తున్నాడు, అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వ ఐటిఐ విద్యార్థులకు సంబంధించి ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. దీన్ని దరఖాస్తు దృశ్య విద్యార్థుల సర్టిఫికెట్ ఇవ్వాల్సిందిగా యాజమాన్యాన్ని సంప్రదించగా, యాజమాని మనోహర్ సర్టిఫికెట్స్ ఇవ్వను అని మీరు ఏమి చేస్తురో చేసుకోండి అంటూ బెదిరిస్తూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నాడని అని అన్నారు. కావున విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా తమరు స్పందించి ఐటిఐ యజమాని మనోహర్ పై క్రిమినల్ కేస్ నమోదు చేసి విద్యార్థుల కు సర్టిఫికెట్స్ అందించేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు మరియు పట్టణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

## కొమురం భీం 125 జయంతి ఘనంగా నిర్వహించిన మంగపేట మండల ఆదివాసి ప్రజా సంఘాల జేపీసీ

మంగపేట,మండల రిపోర్టర్ తులసి(శుభోదయం న్యూస్):



ములుగు జిల్లా,మంగపేట మండలంలోని బుధవారం రోజున మంగపేట మండలం లో కొమరం భీం 125 జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నల్లబోయిన లక్ష్మణ్ రావు మాట్లాడుతూ జెల్ జంగిల్ జమీన్ అంటూ భూమికోసం, భుక్తి కోసం,ఆదివాసుల హక్కులకై పోరాడిన అమర వీరుడు కొమరం భీమ్ జయంతిలు, వర్ధంతిలు ప్రతి గూడెం ప్రతి గ్రామాన జరుపుకోవాలని కోరుతూ. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ నాయకులు పాల్గొని కొబ్బరి కాయ కొట్టి.జెండా ఎగిరేసిన ఆదివాసి జేఏసీ నాయకులు మద్దల అంజయ్య, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదివాసి ప్రజా సంఘాల నాయకులు,చింత కృష్ణమూర్తి, పొద్దెం మల్లికార్జున్,పొదెం నాగేష్, తాటి నాగరాజు, పూనెం రాములు, కురుసం రమేష్, మహిళ నాయకురాలు,ఇరుప అరుణ, తోలేం సౌమ్య, వాసం అన్నపూర్ణ,పున్నెం ప్రశాంత్, సోయం ఈశ్వరయ్య, పొదెం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

గోరి కొత్తపల్లి మండల, రిపోర్టర్ మంతెన సురేష్(శుభోదయం న్యూస్):




కొత్తపల్లి గోరి మండలంలోని చెన్నాపూర్ గ్రామానికి చెందిన ఏరుబాటి మల్లాజీ వయసు 42 సంవత్సరాలు అకస్మాత్తుగా అకాల మరణం చెందడం వలన వారి యొక్క చిన్ననాటి స్నేహితులు, క్లాస్ మేట్స్,గ్రామ పెద్దలు మొదలగువారు అందరి సహకారంతో లక్ష రూపాయలు మల్లాది కూతురు పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి తేది 22-10-25 రోజున వారి యొక్క దశదినకర్మ కార్యక్రమంలో ఆ బాండును వారి యొక్క కుటుంబ సభ్యులకు అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. దీనికోసం వారు తమ మిత్రుని కోసం హెల్పింగ్ హాండ్స్ ఫర్ మల్లాది అని ఒక వాట్సాప్ గ్రూప్ ద్వారా ఈ అమౌంట్ను వివిధ రకాలుగా సేకరించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టి అందరికీ ఆదర్శప్రాయంగా నిలవాలని వారు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు,టెన్త్ క్లాస్ మేట్స్,గ్రామస్తులు,యువకులు,కుల సభ్యులు పాల్గొన్నారు.

## పాదయాత్ర స్వాములకు హెల్త్ కోట్లను పంపిణీ చేస్తున్న-లయన్స్ క్లబ్ సభ్యులు.

బీర్కూర్ మండలం, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):




కామారెడ్డి జిల్లా బీర్కూర్ పట్టణ కేంద్రానికి చెందిన అయ్యప్ప స్వాములు కేరళ రాష్ట్రం లోని శబరిమల పుణ్యక్షేత్రానికి పాదయాత్రగా వెళుతున్న బీర్కూర్ స్వాములకు వారి ఆరోగ్యానికి అవసరమైన మందులు మరియు శక్తిని ఇచ్చే ద్రవపదార్థాలు బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు విజయ్ ప్రకాశ్ గురుస్వామి సుధాకర్ యాదవ్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితాలే రమేష్ సభ్యులు మేకల గాలయ్య, కొట్టూరి సంతోష్,మేకల విట్టల్,వీరయ్య తదితర స్వాములు పాల్గొన్నారు.

## నేడు బీర్కూర్ మండల కళ్యాణ లక్ష్మీ,షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం.

బీర్కూర్,మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):



కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంది అని అధికారులు తెలిపారు. గురువారం (నేడు) బాన్సువాడ పట్టణ కేంద్రం లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి గృహం లో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

# పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే




**శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు**

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్):

బుదవారం గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల పరిధిలోని శ్రీ శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు జాతర సందర్భంగా గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి దేవాలయం లో స్వామి వారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం రథోత్సవాన్ని పూజలు నిర్వహించి. స్వయంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా రథోత్సవం లాగారు రథోత్సవాన్ని ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ....తెలంగాణ జాతర సందడి మొదలైంది. జోగుళాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండలం వెంకటాపురం గ్రామం లోని శ్రీ శ్రీ శ్రీ పాగుంట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) ప్రారంభమైనాయి. నేటి నుంచి తెలంగాణలో జాతర్ల సందడి మొదలైంది. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో రైతులందరూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో పాడి పంటల తో కళకళాలడాల ని నిండు నూరేళ్ల జీవించాలని మనస్ఫూర్తిగా ఆ దేవుడ్ని ప్రార్థిస్తున్నాను. జాతరకు వచ్చే భక్తులకు అన్ని వసతులను కల్పించే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ ఆలయం కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ సర్పంచ్ ఆంజనేయులు నాయకులు ఉరుకుందు, నవీన్ రెడ్డి, యుగంధర్ గౌడ్, శేఖర్ రెడ్డి,రాజేష్, చంద్రశేఖర్, తిమ్మారెడ్డి గోపాల్ రెడ్డి, అమరేష్, గోపి, శేఖర్ రెడ్డి, పవన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు పట్టాల పంపిణీ

పినపాక ప్రతినిధి, (శుభోదయం న్యూస్):





మణుగూరు సమితిసింగరం గ్రామపంచాయతీ లో 126 మంది ఇందిరమ్మ ఇళ్ళు లబ్దిదారులకు మంజూరు పత్రలను పంపిణీ చేసిన, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పాల్గొన రెవెన్యూ అధికారులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు...

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి

సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి అనిల్(శుభోదయం న్యూస్):




పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పోతిరెడ్డిపల్లి పీఎస్ఆర్ గార్డెన్లో ఉచిత వైద్య శిబిరాన్ని మంత్రి దామోదర రాజనర్సింహ బుధవారం ప్రారంభించారు. పోలీసు శాఖ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. పోలీసులు ధైర్యసహసాల తో ముందుకు సాగాలని చెప్పారు. పోలీసులు వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా 136 వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల రెడ్డి, కలెక్టర్ ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్, పాల్గొన్నారు.

## మౌలిక వసతుల అభివృద్ధికి రూ 303 కోట్లు

**సికింద్రాబాద్ :** ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం రక్షణ శాఖ భూముల భూ బదలాయింపులో భాగంగా కంటోన్మెంట్ కు కేటాయించిన 303 కోట్ల రూపాయలను మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగించాలని కంటోన్మెంట్ బోర్డు సమావేశంలో నిర్ణయించినట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, ఎంపీ ఈటెల స్పష్టం చేశారు.

## డి ఎ లు, పి ఆర్ సి లు వెంటనే ప్రకటించాలి

మంగపేట మండల, రిపోర్టర్ తులసి (శుభోదయం న్యూస్):



తెలంగాణ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండు ఏళ్ళుగడిచిపోయి నప్పటికీ. ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన డి ఎ లు( డియర్ నెస్ అలవెన్స్ )పర్సీపీ ఆర్ సి ( పే రివిజన్ కమిషన్) లను తక్షణమే ప్రకటించాలని టీఎస్ యుటిఎఫ్ మంగపేట మండలం ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉద్యోగులను సంతోషంగా ఉంచాలని మండల సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. మండల అధ్యక్షులు గుండం పురుషోత్తం మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఇవ్వాల్సిన. డి ఏ లు అలా ఇవ్వకుండా పాత ప్రభుత్వం లాగానే ప్రస్తుతం ప్రభుత్వం కూడా అదే ధోరణి అవలంబిస్తుంది. డి ఎ లు ప్రభుత్వ పాలకులు మర్చిపోయిన దాఖలుగా అగపడుతున్నాయి. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు ముందు ఉన్నందున వెంటనే 5 డి ఎ లు పెండింగ్లో ఉన్నందున, అన్ని డిఏలు ప్రకటించాలని. అదేవిధంగా పిఆర్సి 2023 జూలై నుండి ఇవ్వాల్సి ఉండగా దాన్ని కూడా మర్చిపోయారు.కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగులకు రావలసిన డిఏలు గాని పిఆర్సి లు గాని ఆర్థికపరమైన అంశాలను ఇబ్బంది పెట్టకుండా ఉంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు అల్లం శ్రీనివాస్, మాలోత్ రాజు, నాగరాజ్, సిహెచ్ లక్ష్మయ్య, మంకిడి స్వరూప, విజయ భాస్కర్, జోష్ణేశ్వరరావు, తల్లాడి నాగేశ్వరావు, మల్లెం నరేష్, అజ్మీర రాజేందర్, లాకావత్ హరిలాల్లాకావత్, బి సుజాత, గడ్డం ప్రేమ్, గూడూరు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు....

## ఓపెన్ హౌస్ కార్యక్రమంలో విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీసులు

రామాయంపేట(శుభోదయం న్యూస్):

మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో పోలీసు అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని పోలీసులు వారం రోజుల పాటు సంస్మరణ వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజాగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.స్థానిక వివేకానంద విద్యాలయానికి చెందిన 62 మంది విద్యార్థులు పోలీసుల పనితీరును సమీపంగా పరిశీలించారు.పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న పట్టుబడ్డ వాహనాలు,పెట్రోలింగ్ వాహనాల వినియోగ విధానం,ఎస్ హెచ్ ఓ కార్యాలయం,రిసెప్షన్ గది అలాగే నేరస్తులను నిర్బంధించే గదులు,సీసీ కెమెరాల నియంత్రణ వాచ్ రూమ్ లను విద్యార్థులు ప్రత్యక్షంగా సందర్శించారు.ఈ సందర్శనలో విద్యార్థులకు పోలీసు




విభాగం నిర్వహణ,భద్రతా చర్యలు నేర నిరోధక వ్యవస్థపై సమగ్ర అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో దేశభక్తి క్రమశిక్షణ సేవాస్ఫూర్తి పట్ల మక్కువ పెంచే లక్ష్యంతో ఈ అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు పోలీసు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై బాలరాజ్ పోలీస్ సిబ్బంది వివేకానంద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## తోనిగండ్ల గ్రామంలో రైతు దుర్గయ్య అనారోగ్యంతో మృతి

రామాయంపేట(శుభోదయం న్యూస్):

మెదక్ జిల్లా రామాయంపేట మండలం తోనిగండ్ల గ్రామానికి చెందిన రైతు పేగుడ దుర్గయ్య (68) 25 రోజుల క్రితం పొలం నుండి ఇంటికి వస్తుండగా ఒక్కసారిగా కళ్ళు తిరిగి పొలం వద్ద పడిపోయాడు.చుట్టుప్రక్కల రైతులు వచ్చి దుర్గయ్యను లేపగా అతను లేవకపోవడంతో దుర్గయ్య కోమాలకు వెళ్లడంతో అంబులెన్స్ కి ఫోన్ చేశారు.108 అంబులెన్స్ లో రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. దుర్గయ్య కు బిపి ఎక్కువ అవ్వడంతో కోమాలకు వెళ్లినట్టు వైద్యులు తెలిపారు.వెంటనే హైదరాబాద్ కి తరలించగా మేడ్చల్ వద్ద ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి మెరుగైన వైద్యం అందించారు.అయిన రైతు దుర్గయ్యను మృత్యువు వదలలేదు. ఇరవై ఆరు రోజులుగా దుర్గయ్య చికిత్స పొందుతూ బుధవారం నాడు తెల్లవారు జామున మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. దుర్గయ్య భార్య లక్ష్మి అనారోగ్యంతో సంవత్సరం కిందట మృతి చెందింది. దుర్గయ్య కు



ముగ్గురు కూతుర్లు ఉన్నారు.ఈ మేరకు తౌనిగండ్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర గిడ్డంగుల మేనేజింగ్ డైరెక్టర్ కొర్ర లక్ష్మీ.

బీర్కూర్ మండలం, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):



కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామం లోని ధాన్యం కొనుగోలు కేంద్రానికి సందర్శించిన తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల మేనేజింగ్ డైరెక్టర్ కొర్ర లక్ష్మీ. ఈ కార్యక్రమం లో రైతులతో కొనుగోలు కేంద్రం గురించి మాట్లాడారు. కేంద్రంలో అన్ని రకాల రిజిస్టర్ లు పరిశీలించిన అనంతరం వరి ధాన్యమును మ్యాచరు తూకం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్,బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి,జిల్లా డీఎస్ఓ వెంకటేశ్వర్లు డిఆర్డిఏ పిడి సురేందర్,డి సి ఓ రామ్మోహన్ రావు,జిల్లా వ్యవసాయ అధికారి జిల్లా మార్కెటింగ్ అధికారి రమ్య,డిఎం శ్రీకాంత్,డిపిఎం సాయిలు,ఏపిఎం శిరీష,సెంటర్ ఇన్చార్జి మహేందర్ గ్రామ సంఘం అధ్యక్షురాలు లక్ష్మీ, వివోఏ కవిత కమిటీ మెంబర్లు మోహన్ కృష్ణ రైతులు పాల్గొనడం జరిగింది

## పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ**

పరిగి(శుభోదయం న్యూస్):




దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామంలో ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజను నిర్వహించారు, ఇల్లు లబ్ధిదారుడు చాపల అఖిల/బద్రి లబ్ధిదారుడు మేము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉన్నామని చెప్పారు, కమిటీ సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని చెప్పారు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెప్పారు, ఈ భూమి పూజ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవికుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చాపల వెంకటయ్య, మాజీ సర్పంచ్ చాపల లక్ష్మయ్య, మాజీ ఉపసర్పంచ్ కొత్త జంగయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మజ్జిగ వెంకటయ్య, చాపల శ్రీనివాస్, వడ్ల సురేందర్, కొత్త అంజయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ తలారి వెంకటయ్య, మజ్జిగ రాములు, కావలి లక్ష్మయ్య, మజ్జిగ మహేష్ చాపల ఆంజనేయ, మజ్జిగ నర్సింలు, పిల్లి వెంకటయ్య బండి వెంకటయ్య, కావలి ఆంజనేయులు చాపల ఆనంద్ కుమార్, ఆర్ నారాయణ రెడ్డి, చాపల నరసింహులు పిల్లి రాజు సూర్య రిపోర్టర్ బద్రి తదితరులు పాల్గొన్నారు....

## ఖమ్మంలో కొడాలి నాని జన్మదిన వేడుకలు

**ఘనంగా నిర్వహించిన వైసిపి యూత్ ఖమ్మం**


కొనిజర్ల, రిపోర్టర్ నవీన్(శుభోదయం న్యూస్):



వైయస్సార్ సిపి సీనియర్ నాయకుడు మాజీ మంత్రి కొడాలి నాని గారు జన్మదినోత్సవ వేడుకలు ఖమ్మం జిల్లాలోని ఆదిత్య కేఫ్ నందు వైసీపీ యూత్ ఖమ్మం డిస్టిక్ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి కొడాలి నాని గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు

## శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.

గద్వాల్ జిల్లా, ప్రతినిధి -రమేష్(శుభోదయం న్యూస్):



కె.టి.దొడ్డి మండలంలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన పాగుంట శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం నడిగడ్డ హక్కుల పోరాట సమితి కె.టి. దొడ్డి మండల నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు వెంకట్రాములు, జమ్మన్న,కె.టి.దొడ్డి మండల నాయకులు స్వామి సామియేల్ రేనప్ప, గజేంద్ర,నరసింహులు, ఉరుకుందు, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవింద్, మండల ఉపాధ్యక్షులు ఆంజనేయులు,మునెప్ప,మల్దకల్, కార్యదర్శి రాము, మల్దకల్ మండల అధ్యక్షుడు బి.విష్ణు,నాయకులు వీరేష్, గోవిందు,వెంకటేష్, దొడ్డన్న, గోపాల్,మీసాల కిష్టన్న,బీసన్న,అంజి, తదితరులు పాల్గొన్నారు.

# టాటా మోటార్స్ దూకుడు

## లక్షకుపైగా డెలివరీలతో సరికొత్త రికార్డు..!


భారత్‌కు చెందిన ప్రముఖ ఆటో మొబైల్ కంపెనీ టాటా మోటార్స్ సరికొత్త రికార్డును సృష్టించింది. దాదాపు నెల రోజుల్లోనే లక్షకుపైగా కార్లను డెలివరీ చేసింది.నవరాత్రుల నుంచి దీపావళి మధ్యకాలంలో కంపెనీ అద్భుతమైన వృద్ధిని నమోదు చేసినట్లు వెల్లడించింది. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సారి అమ్మకాలు 33శాతం వరకు పెరిగాయని టాటా మోటార్స్ చెప్పింది. జీఎస్టీ తగ్గింపుతో పాటు పండుగ సమయంలో డిమాండ్ కారణంగా అమ్మకాలు భారీగా పెరిగాయి. కంపెనీ యూఎస్‌వీ మోడల్స్‌కు ఫుల్ డిమాండ్ కనిపించింది. ఈ సందర్భంగా టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికిల్స్ ఎండీ, సీఈవో శైలేష్ చంద్ర మాట్లాడారు. నవరాత్రుల నుంచి దీపావళి మధ్య నెల రోజుల్లో లక్షకుపైగా వాహనాల డెలివరీలతో చారిత్రక మైల్‌స్టోన్ చేరామన్నారు. ఎస్‌యూవీలు ఈ వృద్ధిని ముందుకు నడిపించాయన్నారు. కంపెనీ విక్రయించిన వాహనాల్లో అత్యధికంగా నెక్సాన్ మోడల్‌ను డిలివరీ చేసింది. 38వేల యూనిట్లతో 73శాతం వృద్ధిని నమోదు చేసింది. అలాగే, టాటా పంచ్ 32వేల యూనిట్లతో 29శాతం వృద్ధిని సాధించినట్లు చెప్పింది. ఎస్‌యూవీలతో పాటు ఈవీ విభాగంలోనూ భారీగానే డెలివరీలు చేసింది. నెల రోజుల పండుగ సీజన్ సమయంలో దాదాపు 10వేలకుపైగా ఈవీ కార్లను డెలివరీ చేసినట్లు చెప్పింది. గతేడాదితో పోలిస్తే అమ్మకాలు 37శాతం పెరిగాయని.. ఈ విజయంతో మిగతా కాలంలోనూ మంచి




ఉత్సాహాన్ని ఇస్తుందని భావిస్తున్నామని.. రాబోయే రోజుల్లో కొత్త మోడల్స్‌ను విడుదల చేసేందుకు సిద్ధమవుతున్నట్లుగా సీఈవో తెలిపారు. ఆటోమొబైల్ ఇండస్ట్రీ అంచనా ప్రకారం.. ఈ సీజన్లో భారీగా అమ్మకాలు జరిగాయి. ధనత్రయోదశి రోజున అన్ని కంపెనీలు కలిసి ఒకేరోజు లక్షకుపైగా వాహనాలను డెలివరీ చేశాయి. మార్కెట్‌లో వీటి విలువ రూ. 8500 కోట్ల నుంచి రూ. 10వేల కోట్ల వరకు ఉంటుందని అంచనా.

# రూ. 6 లక్షల కోట్లు దాటిన దీపావళి అమ్మకాలు

దేశవ్యాప్తంగా ఈ ఏడాది పండుగ సీజన్‌కు భారీగా రిటైల్ వ్యాపారం జరిగింది. ఒక్క దీపావళి సందర్భంగా దేశంలో రికార్డు స్థాయి రూ. 6.05 లక్షల కోట్ల విలువ అమ్మకాలు జరిగాయని వ్యాపారుల సమాఖ్య కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్(సీఏఐటీ) మంగళవారం ప్రకటనలో తెలిపింది. ఇందులో రూ. 5.40 లక్షల కోట్లు వస్తువుల అమ్మకాల ద్వారా, రూ. 65,000 కోట్లు సేవల ద్వారా వచ్చాయని పేర్కొంది. ఇటీవలి జీఎస్టీ సంస్కరణలు, బలమైన వినియోగదారుల సెంటిమెంట్ కారణంగా ఈ స్థాయి వ్యాపారం చూశామని సీఏఐటీ అభిప్రాయపడింది. దేశవ్యాప్తంగా 60 ప్రధాన పంపిణీ కేంద్రాల నుంచి సేకరించిన వివరాల ఆధారంగా సీఏఐటీ ఈ లెక్కలను వెల్లడించింది. గతేడాది దీపావళి వేళ రూ. 4.25 లక్షల కోట్ల అమ్మకాలు జరిగాయని సీఏఐటీ వెల్లడించింది. మొత్తం విక్రయాల్లో కిరాణా, ఎఫ్ఎంసీజీ 12 శాతం, బంగారం, ఆభరణాలు 10 శాతం, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ వస్తువులు 8 శాతం, కన్స్యూమర్ డ్యూరబుల్స్ 7 శాతం, రెడీమేడ్ దుస్తులు 7 శాతం, గిఫ్ట్ ఐటమ్స్ 7 శాతం, హోమ్ డెకార్ 5 శాతం, ఫర్నిషింగ్ అండ్ ఫర్నిచర్ 5 శాతం, స్వీట్స్ అండ్ నమ్కీన్ 5 శాతం, టెక్స్‌టైల్స్, ఫ్యాబ్రిక్స్ 4 శాతం, పూజా వస్తువులు 3 శాతం, పండ్లు, డ్రై ఫ్రూట్స్ 3 శాతం ఉన్నాయి. ప్యాకేజింగ్, హాస్పిటాలిటీ, క్యాబ్ సర్వీసెస్, ట్రావెల్, ఈవెంట్ మేనేజ్‌మెంట్, టెంట్ అండ్ డెకరేషన్, మ్యాన్‌పవర్, డెలివరీ వంటి రంగాల నుంచి సేవల రంగం అమ్మకాలకు రూ. 65,000 కోట్లు వచ్చాయని సీఏఐటీ జాతీయ అధ్యక్షుడు బీ సీ భార్టియా అన్నారు. 72 శాతం మంది వ్యాపారులు రోజువారీ వినియోగ వస్తువులు, పాదరక్షలు, దుస్తులు, మిఠాయి, గృహాలంకరణ, కన్స్యూమర్ డ్యూరబుల్స్‌పై జీఎస్టీ రేట్లు తగ్గించడం వల్లే అమ్మకాల రికార్డు స్థాయిలో పెరిగాయని చెప్పారు. సీఏఐటీ ప్రకారం, ఈ ఏడాది దీపావళికి వాణిజ్యం లాజిస్టిక్స్, ప్యాకేజింగ్, రవాణా, రిటైల్ రంగాల్లో 50 లక్షల తాత్కాలిక ఉద్యోగాల సృష్టి జరిగింది.



అలాగే, గ్రామీణ, సెమీ-అర్బన్ ప్రాంతాలు మొత్తం వాణిజ్యంలో 28 శాతం వాటా కలిగి ఉండటంతో, ఇవి మెట్రోల కంటే ఎక్కువ ఆర్థిక భాగస్వామ్యాన్ని అందించాయని సీఏఐటీ పేర్కొంది

# రెండు బిగ్ మ్యాచ్‌లపై టీమ్ఇండియా 'గురి'వారం!

గురువారం.. ప్రతి వారంలో వచ్చే రోజే కదా అని తేలిగ్గా తీసుకోవద్దు. ఇది భారత క్రికెట్ అభిమానులకు అత్యంత కీలకమైన రోజు. చావోరేవోలాంటి రెండు మ్యాచులపై గురి పెట్టాల్సిన రోజు. ఎందుకు ఇంత ఉపోద్ఘాతం అంటారా? అయితే, ఆ రెండు మ్యాచులు ఏంటి? ఎందుకు అంత కీలకమో ఓ లుక్కేద్దామా మరి..

ఓడితే సిరీస్‌తోపాటు..

ప్రస్తుతం భారత పురుషుల క్రికెట్ జట్టు ఆస్ట్రేలియాలో పర్యటిస్తోంది. తొలుత మూడు వన్డేల సిరీస్‌లో బరిలోకి దిగింది. ఇప్పటికే పెర్త్ వేదికగా జరిగిన మొదటి పోరులో టీమ్ఇండియా ఓడింది. ఇక సిరీస్‌ను కోల్పోకుండా సజీవంగా ఉంచుకోవాలంటే రెండో మ్యాచ్‌లో గెలవడం అత్యంత కీలకం. కేవలం సిరీస్ గురించి మాత్రమే కాకుండా.. ఇద్దరు స్టార్ ప్లేయర్ల ఆటతీరుపైనా అభిమానులు, విమర్శకులు దృష్టి సారించే అవకాశం లేకపోలేదు. ఎందుకంటే తొలి మ్యాచ్‌లో ఆ ఇద్దరు ఘోరంగా విఫలమయ్యారు. ఇక రెండో మ్యాచ్‌లో ఎలా ఆడతారో చూడాలి. ఇంకా అర్థం కాలేదా? ఆ ఇద్దరు ప్లేయర్లు ఎవరో తెలుసా? మన స్టార్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ. శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో ఆడిన తొలి వన్డే కూడా ఇదే. ఈ మ్యాచ్‌లో విరాట్ డకౌట్ కాగా.. రోహిత్ 8 పరుగులకే పెవిలియన్‌కు చేరాడు. మరోవైపు రెండో వన్డేలో రోహిత్ శర్మను రిప్లేస్ చేస్తారనే వార్తలూ వస్తున్నాయి. యశస్వి జైస్వాల్‌తో ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ ఎక్కువ సమయం మాట్లాడటమే దానికి కారణమంటూ తెలుస్తోంది. అయితే, అతడిని పక్కన




పెట్టే అవకాశాలు చాలా తక్కువేనని భారత బ్యాటింగ్ కోచ్ వ్యాఖ్యలను బట్టి తెలుస్తోంది. ఒక్క మ్యాచ్‌తోనే సీనియర్ల ప్రదర్శనను అంచనా వేయడమూ కరెక్ట్ కాదు. అయితే, తుది జట్టులో కుల్‌దీప్ యాదవ్‌కు చోటు కల్పించాలనేవారూ లేకపోలేదు. మరి ఎవరిని తప్పిస్తారనేది ఆసక్తికరమే.

అడిలైడ్ వేదికగా ఉదయం 9 గంటలకు భారత్ – ఆసీస్ మ్యాచ్ ప్రారంభం

స్టార్ స్పోర్ట్స్, హాట్‌స్టార్ ఓటీటీలో ప్రత్యక్ష ప్రసారం

భారత్ తుది జట్టు (అంచనా): రోహిత్ శర్మ/యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్, సుందర్/కుల్‌దీప్, నితీశ్ కుమార్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, సిరాజ్

అసలు ప్రమాదం ఇదే..

మెన్స్ క్రికెట్‌లో రేపటి మ్యాచ్‌ను ఓడినా పెద్ద నష్టమేం ఉండదు. కాకపోతే ఓ సిరీస్‌ను కోల్పోవాల్సి ఉంటుంది. అదే మహిళల క్రికెట్‌లో మాత్రం 'ట్రోఫీ' దక్కే ఛాన్స్‌ను మిస్ చేసుకున్నట్లే అవుతుంది. ఎందుకంటే సెమీస్‌కు చేరుకోవాలంటే ఇక్కడ్నుంచి మిగిలిన రెండు మ్యాచులూ భారత మహిళా జట్టుకు గెలవడం అత్యంత కీలకం. టాప్ – 4లో స్థానం కోసం న్యూజిలాండ్ కూడా ఈ రేసులో ఉంది. గురువారం రోజున కివీస్‌తోనే టీమ్ఇండియా తలపడాల్సి ఉంది. ఇందులో గెలిస్తే పెద్దగా ఇబ్బందుల్లేకుండానే సెమీస్‌కు భారత్ చేరుకుంటుంది. చివరి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను ఓడించడం పెద్ద కష్టమేం కాదు. ఇప్పటికే దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ సెమీస్‌కు అర్హత సాధించాయి. ప్రస్తుతం భారత్ (5 మ్యాచుల్లో 4 పాయింట్లు), న్యూజిలాండ్ (5 మ్యాచుల్లో 4 పాయింట్లు), శ్రీలంక (6 మ్యాచుల్లో 4 పాయింట్లు) నాలుగో బెర్తు కోసం పోటీపడుతున్నాయి. బంగ్లా, పాక్ ఇప్పటికే ఎలిమినేట్ అయిపోయాయి. ఒకవేళ న్యూజిలాండ్‌తో మ్యాచ్ వర్షం కారణంగా రద్దైనా.. భారత్ తన చివరి మ్యాచ్‌లో బంగ్లాను ఓడిస్తే చాలు సెమీస్‌కు చేరుతుంది. మరోవైపు కివీస్ చివరి పోరు ఇంగ్లాండ్‌తో ఉంది. ఆ జట్టును ఓడించడం అంత సులువేం కాదు.

నవీ ముంబయిలోని డీవై పాటిల్ స్టేడియం వేదికగా భారత్ – న్యూజిలాండ్ మ్యాచ్

మధ్యాహ్నం 3 గంటలకు మ్యాచ్ ప్రారంభం

స్టార్‌స్పోర్ట్స్ ఛానళ్లు, హాట్‌స్టార్ ఓటీటీల్లో ప్రత్యక్ష ప్రసారం

భారత తుది జట్టు (అంచనా): ప్రతీకా రావల్, స్మృతి మంధాన, హర్లీన్ డియోల్, హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), దీప్తి శర్మ, రిచా ఘోష్, అమన్‌జోత్ కౌర్, స్నేహ్ రాణా, క్రాంతి గౌడ్, శ్రీ చరణి, రేణుకా ఠాకూర్

## లెఫ్టినెంట్ కల్నల్‌గా నీరజ్ చోప్రా

న్యూఢిల్లీ: భారత మేటి జావెలిన్ త్రోయర్, ఒలింపిక్ పతక విజేత నీరజ్ చోప్రాకు అరుదైన గౌరవం దక్కింది. జావెలిన్ సూపర్ స్టార్ నీరజ్ చోప్రాకు భారతీయ ఆర్మీలో గౌరవప్రదమైన లెఫ్టినెంట్ కల్నల్ ర్యాంక్‌ను అందజేశారు. ఢిల్లీలోని సౌత్ బ్లాక్‌లో ఆయన్ను ఆ ర్యాంక్‌తో సన్మానించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నీరజ్ చోప్రా కుటుంబం కూడా ఈ ఈవెంట్‌ను ప్రత్యక్షంగా వీక్షించింది. పట్టుదలకు, దేశభక్తికి నీరజ్ చోప్రా నిదర్శనమని రాజ్‌నాథ్ అన్నారు. ప్రభుత్వ గెజిట్ ప్రకారం నీరజ్ చోప్రా నియామకం ఏప్రిల్ 16వ తేదీన జరిగింది. జూనియర్ కమీషన్డ్ ఆఫీసర్‌గా నయిబ్ సుబేదార్ ర్యాంకుతో నీరజ్ చోప్రా 2016 ఆగస్టులో భారతీయ



సైన్యంలో చేరారు. నీరజ్ చోప్రాకు గతంలో పద్మశ్రీ, మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న , అర్జున అవార్డులు దక్కాయి. పరమ విశిష్ట సేవా మెడల్, విశిష్ట సేవా మెడల్ కూడా ఆయన గెలుచుకున్నారు. 2020లో టోక్యోలో జరిగిన ఒలింపిక్స్ క్రీడల్లో జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా స్వర్ణ పతకం గెలుచుకుని చరిత్ర సృష్టించారు. ఆ తర్వాత 2024 పారిస్ ఒలింపిక్ క్రీడల్లో రజత పతకం సాధించాడు. 2023 వరల్డ్ అథ్లెటిక్స్‌లో గోల్డ్ మెడల్ కొట్టాడు. ఏషియన్, కామన్‌వెల్త్ గేమ్స్‌తో పాటు డైమండ్ లీగ్‌ల్లోనూ అతను స్వర్ణ పతకాలు గెలుచుకున్నాడు. నీరజ్ చోప్రా తన జావెలిన్‌ను అత్యుత్తమంగా 90.23 మీటర్ల దూరం విసిరి రికార్డు సృష్టించాడు. నీరజ్ సాధించిన విజయాలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ కీర్తించారు. రాబోయే తరాలకు ఇన్‌స్పిరేషన్‌గా ఆయన నిలుస్తారన్నారు.

## న్యాయవాదుల సంక్షేమానికి కృషి

సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి(శుభోదయం న్యూస్):



న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. నూతన గౌరవాధ్యక్షుడుగా ఎన్నికైన విష్ణువర్ధన్ రెడ్డిని సంగారెడ్డి అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఉపాధ్యక్షులు భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేష్, కార్యవర్గ సభ్యులు మల్లేశం, శ్రీకాంత్, శ్రీనివాస్,మంజులా రెడ్డి, బుచ్చయ్య,సుభాష్ చందర్, మాణిక్ రెడ్డి, నరసింహ, పాల్గొన్నారు.

## లీల గ్రూప్ చైర్మన్ డా.మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

రామాయంపేట(శుభోదయం న్యూస్):






మెదక్ జిల్లా నిజాం పేట మండల కేంద్రంలో బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మోహన్ నాయక్ కు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.ఆనంతరం ఈ ఉచిత హెల్త్ క్యాంపులో డాక్టర్ మోహన్ నాయక్ దగ్గరుండి బిపి షుగర్ తదితర రోగాలతో బాధపడుతున్న నిరుపేద ప్రజలకు వారి సమస్యలను తెలుసుకొని వారికి ఉచిత పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.ఈ ఉచిత హెల్త్ క్యాంపులో దాదాపుగా 650 నుండి 700 మంది వరకు ఈ హెల్త్ క్యాంపును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు అమరసేనారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు పుస్తే మట్టెలు ఆర్థిక సహాయం,చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ మెదక్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న మోహన్ నాయక్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఉచిత హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలందరికీ వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాబు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహేందర్,మారుతి, నజీరుద్దీన్,వై వెంకటేశం, కోమాట సుధాకర్,గరుగుల శ్రీనివాస్,నాగరాజు,శ్రీశైలం, సామల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## టెక్ దిగ్గజం అమెజాన్ కీలక నిర్ణయం




ప్రస్తుతం టెక్ ప్రపంచాన్ని ఏఐ శాసిస్తున్న సంగతి తెలిసిందే. ఏ పనిచేసేందుకు అయినా ఏఐని వినియోగిస్తున్నారు. అంతేకాకుండా కొన్ని పనులకు ఏఐ ఆధారంగా పనిచేసే రోబోటిక్స్ వినియోగిస్తున్నారు.దీంతో ఇప్పటికే లక్షల్లో ఉద్యోగాలను ఏఐ భర్తీ చేసేసింది. ఇక టెక్ దిగ్గజం అమెజాన్ తమ కంపెనీలో ఏకంగా 6లక్షల కార్మిక ఉద్యోగాల్లో రోబోటిక్స్‌నే నియమించుకోవాలని నిర్ణయం తీసుకుందట. ఈ మేరకు అంతర్జాతీయ మీడియాలో అనేక కథనాలు వస్తున్నాయి. వాటి ప్రకారం, అమెజాన్ 2033 నాటికి అమెరికాలో 6లక్షల కంటే ఎక్కువ ఉద్యోగాలను రోబోలతోనే భర్తీ చేయాలని ఆలోచిస్తుంది. తమ కంపెనీ కార్యకలాపాల్లో 75శాతం ఉద్యోగాలను 2027 నాటికి ఆటోమేషన్ ద్వారానే భర్తీ చేయాలని నిర్ణయం తీసుకుంది. అమెజాన్ గోదాంలు, షిప్పింగ్ కేంద్రాలలో రోబోలను తీసుకురావడం ద్వారా 2025 నుండి 2027 వరకు దాదాపు 12.6 బిలియన్లను ఆదా చేసుకోవచ్చని భావిస్తోంది. ఇప్పటికే అమెజాన్‌లో భారీగా లే ఆఫ్స్ జరిగిన సంగతి తెలిసిందే. సంస్థ తీసుకున్న ఈ నిర్ణయంతో భవిష్యత్‌లో భారీగా ఉద్యోగాల కోత తప్పదని నిపుణులు చెబుతున్నారు.

## ఫ్లాట్‌గా ముగిసిన ముహూరత్ ట్రేడింగ్



దీపావళి పండుగ సందర్భంగా స్టాక్ మార్కెట్లలో మంగళవారం జరిగిన ప్రత్యేక సెషన్ 'ముహూరత్ ట్రేడింగ్' ఫ్లాట్‌గా సాగింది. దీంతో కొత్త సంవత్-2082 సానుకూలంగా ప్రారంభమైందని చెప్పవచ్చు.దీపావళి పండుగకు ఏదైనా పని మొదలుపెడితే విజయం దక్కుతుందని పెట్టుబడిదారులు నమ్ముతారు. ఈ పర్వదినం రోజు ట్రేడింగ్ చేస్తే, వచ్చే ఏడాది దీపావళి కల్లా లాభాల పంట పండుతుందని విశ్వసిస్తారు. ఈ కారణంగానే చాలామంది ట్రేడర్లు, ఇన్వెస్టర్లు ముహూరత్ ట్రేడింగ్‌లో పాల్గొంటారు. గంటపాటు జరిగిన ఈ ట్రేడింగ్‌లో భారీ ర్యాలీ లేకపోయినప్పటికీ, సూచీలు స్వల్ప లాభాలను సాధించాయి. దీంతో సెన్సెక్స్ 62 పాయింట్లు పెరిగి 84,426 వద్ద, నిఫ్టీ 25 పాయింట్లు లాభపడి 25,868 వద్ద ముగిశాయి. ట్రేడర్స్, ఇన్వెస్టర్స్ కొత్త అకౌంట్ ఏడాది ప్రారంభానికి గుర్తుగా మధ్యాహ్నం 1.45 గంటలకు మొదలైన ముహూరత్ ట్రేడింగ్‌లో మొదట సెన్సెక్స్ 270 పాయింట్ల కంటే ఎక్కువగా ర్యాలీ చేసింది. నిఫ్టీ కూడా 25,900కి పైగా ఎగసింది. అయితే, కొద్దిసేపటి తర్వాత మార్కెట్లలో జోరు తగ్గింది. ఆఖర్లో ఒత్తిడి కారణంగా లాభాలు తగ్గాయి. కీలక బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్, మహీంద్రా, టాటా మోటార్స్ వంటి స్టాక్ రాణించాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్, భారతీ ఎయిర్‌టెల్, మారుతీ సుజుకీ, టీసీఎస్ షేర్లు బలహీనపడ్డాయి. కాగా, దీపావళి బలిప్రతిపద కారణంగా బుధవారం స్టాక్ మార్కెట్లు పనిచేయవు. తిరిగి గురువారమే మార్కెట్లు తెరుచుకుంటాయి.

# భూ భారతి చట్టంపై జీపివోలకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి





**జగిత్యాల :** భూ భారతి చట్టం పై జీపివో లకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.బుధవారం జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయం లో జీపివో లకు భూ భారతి చట్టంపై శిక్షణ, అవగాహన, విధి నిర్వహణ బాధ్యతలపై శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రతి రెవెన్యూ క్లస్టర్ కు ఒక గ్రామ పాలనాధికారి (జీపివో) ఉంటారని తెలిపారు. గ్రామ పాలనాధికారులు రికార్డుల నిర్వహణ, భూమి హక్కుల రికార్డు (ఆర్.ఓ.ఆర్), వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ మరియు మ్యూటేషన్, వారసత్వంగా వచ్చిన భూములను మ్యూటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యూటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, వివిధ రకాల రెవెన్యూ సర్వీసుల గురించి నూతన జీపివోలకు శిక్షణ మరియు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. భూ భారతి చట్టంలోని ముఖ్యమైన సెక్షన్ల గురించి జీపివో లకు వివరించారు.అలాగే జీపివోలు గ్రామ పటం, ప్రాథమిక సమాచారం,నీరు,ఇసుక, ఇతర మైనింగ్ కార్యకలాపాలపై నియంత్రణ తోపాటు, కులం, నివాసం,ఆదాయం, లోకల్ ఏరియా, ఇతర ధృవీకరణ పత్రాల మంజూరు కొరకు విచారణ నివేదికలో క్రియాశీలంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. విలేజ్ మ్యాప్ ఖచ్చితంగా విధి నిర్వహణలో వెంట ఉండాలని, సెత్వార్, ఖాస్రా వంటి రికార్డులపై ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రకృతి వైపరీత్యాలు, అసాధారణ సంఘటనలు జరిగినప్పుడు స్థానికంగా ఉండాలని, ప్రాథమిక సమాచారం మండల తహసీల్దార్, ఉన్నతాధికారులకు తెలియజేయాలని తెలిపారు.శిఖం భూములు, ప్రభుత్వ భూముల ఆక్రమణ జరగకుండా నెలలో కనీసం రెండుసార్లు సందర్శించాలని తెలిపారు.గ్రామాల్లోని ఇసుక, మట్టి అక్రమ రవాణా అరికట్టాల్సిన బాధ్యత జీపివోలదేనని తెలిపారు. జిల్లాలో టిప్పర్ లతో మట్టి, ఇసుక రవాణాకు అనుమతులు లేవని,స్థానిక తహసీల్దార్ అనుమతులతోఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ట్రాక్టర్ లలో ఇసుక కానీ మట్టి కానీ రవాణా చేయవచ్చని తెలిపారు. ఆనంతరంఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత మాట్లాడుతూ రెవెన్యూ వ్యవస్థ ప్రభుత్వ పాలనలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.రెవెన్యూ చట్టాలపై సమగ్రంగా అవగాహన కలిగి ఉండాలని నూతన జీపివోలకు సూచించారు. గ్రామాల్లోని ప్రభుత్వ భూములను పరిరక్షించడంలో ముఖ్య భూమిక వహించాలని కోరారు.అలసత్వం చూపకుండా నిబద్దత, క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలని తెలిపారు.గ్రామభివృద్ధిలో గ్రామ పాలనాధికారుల బాధ్యత కీలకం కాగా ప్రలోబాలకు లొంగకుండా అర్జీదారుల అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదించాలని కోరారు.రెవెన్యూ సెక్షన్ల పై పూర్తి పట్టు ఉండాలని ఏవైనా సందేహాలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆనంతరం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ మాట్లాడుతూగ్రామంలోని భూ సమస్యలపై క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని,ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు అర్హులను ఎంపిక చేయాల్సిన బాధ్యత జీపివోల దేనని పేర్కొన్నారు.భూ భారతి చట్టం,సర్టిఫికేట్ వెరిఫికేషన్ లాంటి ముఖ్య పనులను జీపివోలు నిర్వర్తించాలని అందుకు పూర్తి అవగాహన తప్పనిసరిగా ఉండాలని కోరారు.రెవెన్యూ చట్టంలోని పలు ముఖ్య సెక్షన్ల గురించి వివరించారు. గ్రామసభల్లో నిర్వహించిన భూ భారతి సదస్సుల్లో వచ్చినటు వంటి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించలన్నారు. గ్రామాల్లోని ఇసుక, మట్టి అక్రమ రవణాలను నిలువరించాల్సిన బాధ్యత జీపివోల దేనని తెలిపారు.చట్టాలను ఉపయోగించే సందర్బంలో రూల్స్ పాటించాలని,సమస్యలను పరిష్కరించే విషయం లో ఏవైనా సందేహాలుంటే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.వో హకీమ్,సంబంధిత అధికారులు,జీపివో లు, తదితరులు పాల్గొన్నారు..

# రేవంత్ రెడ్డి పాలన అంతా సగం సగం అంతా ఆగం ఆగం

**సిద్దిపేట :** సిద్దిపేట మార్కెట్ యార్డ్ లో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి హరీష్ రావు ప్రారంభించారు. మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంలో ఆలస్యం చేయడం జరిగింది. ఇప్పటికే సిద్దిపేట మార్కెట్ యార్డ్ లో 14 వేల క్వింటాళ్ల మక్కలు దళారుల పాలయింది. కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించడం వల్ల మక్కల రైతులు మద్దతు ధర కంటే తక్కువకు 1600 రూపాయలకు దళారులకు అమ్ముకోవడం జరిగిందని అన్నారు. ప్రతి ఎకరాకు కేవలం 18 క్వింటాళ్ళు మాత్రమే కొంటామని ప్రభుత్వం కొత్త నిబంధన పెట్టడం దుర్మార్గం. రైతు 25 నుంచి 30 క్వింటాళ్ల మక్కలు పండిస్తే 18 క్వింటాలు మాత్రమే ప్రభుత్వం కొంటా అంటే మిగతాది దళారుల పాలవుతుంది. పండిన పంట అంతా కొంటాం. కొని బోనస్ ఇస్తామన్న రేవంత్ రెడ్డి ఎందుకు కోతలు పెడుతున్నారు. ప్రతి గింజకు మద్దతు ధర ఇచ్చుకుంటా అని, ప్రతి పంటకు బోనసిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం జాడ లేదు. కొనుగోలు కేంద్రాలను కూడా అడగంగా అడగంగా అరిగోసపెట్టి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న ప్రభుత్వం. మక్కలు కొనుగోలు మీద పెట్టిన



నియంత్రణను ఎత్తివేయాలని, పండించిన మక్క పంటను పూర్తిగా కొనాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. రుణమాఫీ చేస్తానని సగం చేసి సగం ఎగ్గొట్టిండ్రు. రైతుబంధు ఇస్తా అని రెండు పంటలకు ఇచ్చి రెండు పంటలకు కోత పెట్టింద్రు. బోనస్ కూడా ఒక పంటకు ఇచ్చి ఒక పంటకు ఎగ్గొట్టింది కాంగ్రెస్ పార్టీ. రేవంత్ రెడ్డి పాలన అంతా సగం సగం అంతా ఆగం ఆగం. మిగిలిన రుణమాఫీని ప్రభుత్వం తక్షణమే పూర్తి చేయాలి. అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలి. పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు.

## అధ్వాన్న పరిస్థితిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల రోడ్లు

### హ్యూమన్ రైట్స్ సంస్థ చైర్మన్ డా. సీహెచ్ విజయ మోహనరావు



**భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల రోడ్లు అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ చైర్మన్ డా,, సీహెచ్ విజయ మోహనరావు పేర్కొన్నారు. నేషనల్ ఎస్ టీ రైట్స్ చీఫ్ దిలీప్ కుమారుడు అధ్యక్షతన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ సమావేశం జరిగింది.ఈ సమావేశం లో ప్రజలు ఎదుర్కొం టున్న తీవ్రమైన సమస్య గురించి చర్చించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూసామాన్యులు, రైతులు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, విద్యార్థులు పడుతున్న అగచాట్లు,ఏజెన్సీ ప్రాంతములో బ్రతుకుతున్న గిరిజనులు, దళితులు, ఆయా సామాజిక వర్గం ప్రజలు తీవ్రంగా ఎదుర్కొంటున్న ప్రయాణములు అగచాట్లు అంతా ఇంత కాదన్నారు.రోడ్లు పెద్ద పెద్ద గుంతలు కలిగి తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసారు.వైద్యం కోసం, ఉద్యోగం, ఇంటర్వ్యూ, పాఠశాలలకు, కళాశాలలకు సమయానికి వెళ్లలేక సతమతమౌతున్న ప్రజల కష్టములు అంతా ఇంత కాదని, దీనికి తోడు వరదలు, గోదావరి ముంపు వలన తీవ్రమైన కష్టములు, ప్రతి రోజు ఇసుక లారీలు సుమారు 400 నుండి 500 అధిక లోడ్ తో నడవటం వలన రోడ్లు తీవ్రముగా దెబ్బతిని, ప్రజలు పడుతున్న కష్టములు భగవంతునికి ముడుతున్నాయని అన్నారు.ప్రభుత్వం, రోడ్లు రవాణా మంత్రిత్వ శాఖలు స్పందించి వెంటనే మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారని అన్నారు. గోదావరి ముంపునకు, వర్షానికి తూరుబాక బ్రిడ్జి వద్ద రిపేర్ వలన వాహనాలు సైడ్ రోడ్ కు దిగి వెళ్తుంటే కూరుకు పోవుట వలన ములకపాడు నుండి ప్రయాణించి భద్రాచలం వెళ్ళటానికి సుమారు 3, 4 గంటల సమయం పడుతుంది. ప్రజలు పడుతున్న కష్టములు ప్రభుత్వం గ్రహించి తగిన మరమ్మతులు చేయవలసినదిగా ఇంటర్నేషనల్ హ్యూమెన్ రైట్స్ కోరుతుందన్నారు. చీఫ్ అడ్వైసర్, వైస్ ప్రసిడెంట్ యేసుజీవం, డిస్ట్రిక్ట్ కోర్డినేటర్స్ పెద్దపుడి కనకరాజు, జి చిరంజీవి, ప్రసిడెంట్ కొట్ర బాబురావు, సెక్రెటరీ తన్నీరు, కృష్ణ, జాయింట్ సెక్రెటరీ తెల్లం శ్రీనివాసు, ట్రేస్రీర్ మేకల, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల లొంగుబాటు కీలకమైనప్పటికీ అది తాత్కాలికమే

### దోపిడి వ్యవస్థ ఉన్నంత వరకు,ప్రజాతిరుగుబట్లు ఉంటూనే ఉంటాయి

### బీజేపీ, ఆర్ఎస్ఎస్ , విప్లవ ప్రతి ఘాతక,సైనిక ఆపరేషన్ కగర్ దాడులను ఖండించండి

### సిపిఐ ( ఎమ్ ఎల్) సీపీ రెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ పిలుపు

**హైదరాబాద్ :** అమరుల త్యాగాలను ఎత్తి పట్టండి బీజేపీ, ఆర్ఎస్ఎస్ , విప్లవ ప్రతి ఘాతక,సైనిక ఆపరేషన్ కగర్ దాడులను ఖండించాలని సిపిఐ ( ఎమ్ ఎల్) సీపీ రెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ పిలుపు నిచ్చారు. కేంద్రం లో బీజేపీ,ఆర్ఎస్ఎస్ ,బ్రాహ్మణీయ,మనువాద,దళారీ పెట్టుబడి దారుల విష వలయంలో,ఆపరేషన్ కగర్ అష్ట ద్రిగ్భందంలో దేశ మూలనివాసుల జీవితాలు చిన్న బిన్నం అవుతున్నాయిభూమి పుత్రులైన అడవి బిడ్డలను అడవి నుండి గెంటి వెయ్యడం అంటే అడివిలో ఉన్న ఖనిజ సంపదను దోసుకోవడం, అందుకు మావోయిస్ట్ లు అడ్డు ఉన్నారని వర్ని డెడ్లైన్ పెట్టే ఆపరేషన్ కగర్ కొనసాగిస్తున్న బీజేపీ, ఆర్ఎస్ ఎస్, సామ్రాజ్య వాద దోపిడి సంస్థలు ,అందులో మావోయిస్టుల లొంగుబాటు కీలకమైనప్పటికీ,అది తాత్కాలికమే



అవుతుంది,దోపిడి వ్యవస్థ ఉన్నంత వరకు,ప్రజాతిరుగుబట్లు ఉంటూనే ఉంటాయన్నారు., ఈ పోరాటాలు ఏ రూపమైన తీసుకోవచ్చు ,ఇటీవల నేపాల్ యువత తిరుగుబాటు,కేంద్రం లోని బీజేపీ ఆర్ఎస్ఎస్,నిత్యం దళితులు, ముసింలు, క్రిస్టియన్,ఆదివాసీలు,దేశ మూలనివాసీల మీద దాడులు చేస్తూనే ఉన్నాయి,వీటికి తోడు దేశ ,విదేశీ,బహుళజాతి కంపెనీలు దేశ సంపదను దోసుకుంటున్నారు,దీనికి సజీవ సాక్ష్యం కేంద్రంలోని బీజేపీ యే, దేశంలో, దరిద్రం, నిరుద్యోగం, ఆకలిచవులు, వివక్షత మితిమీరి పోయాయి, రాజ్యాంగంలో రాసుకున్న కనీస మౌలిక హక్కులైన కూడా, గూడు, విద్య,వైద్యం,ఉపాధి,కల్పించలేనిఅసమర్థత పాలనలో ప్రజలు మగ్గిపోతున్నారన్నారు.మావోయిస్టు లొంగుబట్లు కోట్లాది పీడిత ప్రజల ఆశలపై నీళ్ళు చల్లడమేనని, మావోయిస్టు లొంగుబాటు వాళ్ళ విజ్ఞతకే వదిలేస్తున్నాం కానీ,తుపాకీ గొట్టం ద్వారానే పీడితుల రాజ్యం నిర్మిస్తామని, పార్టీ,ప్రజల ఆయుధాలను ,ప్రజల సొత్తును ప్రజలకివకుండా,అన్నల దుస్తులు ధరించి, ప్రజల ఆయుధాలను రాజ్యానికి ఇవ్వడం ఏమిటి?,భారత రాజ్యాంగమే పనికి రానిది ఇది కేవలం పెట్టుబడి దార్ల విష పిటిక అన్న వారు ,నేడు అన్నల డ్రెస్ లో ఉండి, రాజ్యంగా పుస్తకాలను పుచ్చుకోవడం ఏమిటి ఈ 40 సంవత్సరాలు, మీతో ఎంతో మంది కామ్రేడ్,తోటి విప్లవ సంస్థలు,ప్రగతిశీల అభ్యుదయ,కవులు,రచయితలకు, అన్యోన్య త్యాగాల బాటలో ప్రయాణిస్తూ నేలకొరిగిన అమర వీరుల కుటునీ బలకు మీరు సమాధానం చెప్పాలి, చరిత్ర నిర్మాతలు ప్రజలే,అంతిమవిజయం ప్రజలే కావున మీరు ఎవరి పక్షము తెలుపాలని సీపీఐ ( ఎమ్ ఎల్) చంద్ర పుల్లారెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ కోరడమైనది

## మంత్రి కొండ సురేఖ వల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టం

### గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

**వరంగల్ :** మంత్రి కొండ సురేఖ వల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టం అని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి అన్నారు బుదవారం మీడియా తో మాట్లాడుతూ మంత్రి కూతురు సుస్మిత పటేల్ సీఎంపై వేము నరేందర్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలనును ఆయన తీవ్రంగా ఖండించారు. వేమునరేందర్ రెడ్డి ఈస్ట్ లో పోటీ చేయలేదు వెస్ట్ లో పోటీ చేసినారు వేం నరేందర్ రెడ్డి వరంగల్ సికేం హాస్పిటల్లో జన్మించినాడు అతనికి 50 సంవత్సరాలు వరంగల్ లో ఇల్లు ఉన్నది వారి తల్లిదండ్రులు తూర్పులో సంబంధాలు ఉన్నాయి సీఎం మంత్రి కొండా సురేఖకు సహకరించడం లేదా అనడం విడ్డూరంగా ఉందన్నారు. కొండల్ రెడ్డి తిరుపతిరెడ్డి ప్రోటోకాల్ ప్రకారం సీఎం తమ్ముళకు గన్మెన్లు ఉంటే తప్పులేదు ఎక్స్ ఎమ్మెల్సీ త్రీ ప్లస్ త్రీ గన్మెన్లు సీఎం కనిపించలేదా సుమంత్ మంత్రి ఇంట్లో ఉంటే పోలీసులు అరెస్టు చేయడానికి వెళ్ళినప్పుడు పోలీసులు ఉండగా మంత్రి సుమంత్ మీడియా సాక్షిగా తన కారులో తీసుకొని వెళ్లడం సుమంత్ ఆగన్ను అది బయటికి తెలియాలని డిమాండ్ చేసారు. ఎప్పుడు వివాదాల్లో ఉండే మంత్రి కొండా సురేఖ వేములవాడ కోడల్ సమ్మక్క సారక్క టెండర్ల విషయంలో భద్రకాళి సభ్యుల విషయంలో నాగార్జున సమంత విషయాలపై కేటీఆర్ మరియు ఎంపీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలపై వివాదాలు టెంపుల్ ఎమ్మెల్యే నాగరాజ్ తో పరకాలలో పోలీస్ స్టేషన్ లో సిఐ సీట్లో కూర్చొని పంచాయతీ చేయడం కేఎం కాంటెస్ట్ పొలిటిక్స్ అన్నది ఎంపీగా రెండుసార్లు ఎమ్మెల్యేగా జెడ్పిటిసి గా ఎందుకు ఓడిపోయారు ఈ విషయాలు గుర్తు లేదా టిఆర్ఎస్ పార్టీ పరకాల నుండి సహోదరుడిని నిలబెట్టిండు మరి ఎందుకు ఓడిపోయిండు కాంగ్రెస్ పార్టీ నుండి వద్దిరాజు రవిచంద్ర తూర్పులో నిలబెట్టి రవిచంద్ర ఎందుకు ఓడిపోయినాడు మంత్రి కూతురు మా నాన్న గ్రౌండ్ లీడర్ అన్నప్పుడు వీరు ఎలా ఓడిపోయినారు మీరే సమాధానం చెప్పాలి అని రాజనాల శ్రీహరి అన్నాడు...

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రైతులు పండించిన మొక్కజొన్న కొనుగోలు కోసం కేంద్రాలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు.. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మంజూరైన సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రైతులకు సకాలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తే మధ్య దళారులకు అమ్ముకునే దుస్థితి రాదని తాను రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిల్ల శ్రీధర్ బాబు, అడ్డూరి లక్ష్మణ్ కుమార్ లకు ఈనెల 8న వినతిపత్రం అందజేశానని అలాగే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ద్వారా ప్రత్యేకంగా వినతి పత్రం పంపించామని కొనుగోలు కేంద్రాలను మంజూరు చేసిన మంజూరు కృషి చేసిన రాష్ట్ర మంత్రులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకరించిన జగిత్యాల మేడిపల్లి శాసనసభ్యులు డాక్టర్ ఎం సంజయ్ కుమార్, డాక్టర్ మేడిపల్లి సత్యం,మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ లకు కృతజ్ఞతలు తెలిపారు.. రైతులు తమ మొక్కజొన్న పంటను ప్రభుత్వం ప్రారంభించిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని బయట మధ్య దళారీల కంటే రాష్ట్ర ప్రభుత్వం 2400 మద్దతు ధరతో మొక్కజొన్నలు కొనుగోలు చేస్తుందని అన్నారు..

## మౌళిక వసతుల అభివృద్ధికి రూ 303 కోట్లు

**సికింద్రాబాద్ :** ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం రక్షణ శాఖ భూముల భూ బదలాయింపులో భాగంగా కంటోన్మెంట్ కు కేటాయించిన 303 కోట్ల రూపాయలను మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగించాలని కంటోన్మెంట్ బోర్డు సమావేశంలో నిర్ణయించినట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, ఎంపీ ఈటెల స్పష్టం చేశారు. ఇటీవల కంటోన్మెంట్ బోర్డు సమావేశాన్ని బహిష్కరించిన ఎంపీ ఈటెల ఎమ్మెల్యే శ్రీ గణేష్ లు ఈరోజు జరిగిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా 303 కోట్ల రూపాయలు తీసుకువచ్చిన ఘనత తమదేనంటూ బిజెపి నాయకులు కంటోన్మెంట్ బోర్డు కార్యాలయ ఆవరణలో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రాంతంలో దీర్ఘకాలికంగా ఉన్న సివరేజ్, డ్రైనేజ్, తాగునీటి సమస్యలతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించేందుకు నిధులను సక్రమంగా వినియోగించాలని కోరారు.కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ గతంలో ఎంపీగా పనిచేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కృషి ఫలితంగానే 303 కోట్ల రూపాయలు వచ్చాయని తెలిపారు. కంటోన్మెంట్లోని కనీస వసతుల కల్పనతోపాటు ఇతర సమస్యలను తీర్చేందుకు ఈ నిధులను వినియోగించాల్సిన అవసరం ఉందని అన్నారు. కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధి కోసం ఈ నిధులను వినియోగించి దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. కంటోన్మెంట్ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను ప్రజలు అధికారులకు విన్నవించుకునేందుకు తగిన సమయం ఇవ్వాలని బోటు సమావేశంలో కోరినట్లు ఎమ్మెల్యే శ్రీ గణేష్ పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేగా, ఈటెల రాజేందర్ ఎంపీగా గెలవకముందే ఎలివేటెడ్ కారిడార్లు, భూ బదలాయింపు జరిగాయని అన్నారు.303 కోట్ల రూపాయలు కంటోన్మెంట్ బోర్డు ఖాతాలో జమ కావడంలో అప్పటి మల్కాజ్ గిరి ఎంపీ ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఈవోలు అజిత్ రెడ్డి, మధుకర్ నాయక్ ల కృషే అని ఆయన అన్నారు.

## ఆర్థిక, ఎగుమతులు, స్థిరమైన అభివృద్ధి రంగాలలో దూసుకుపోతున్న సింప్లీజిత్ గ్రూప్

**హైదరాబాద్ :** ఆర్థిక, ఎగుమతులు, స్థిరమైన అభివృద్ధి రంగాలలో బలమైన స్థానం కలిగిన విభిన్న వ్యాపార సంస్థ సింప్లీజిత్ గ్రూప్, తన 14వ కార్యకాలంలో ఒక కీలక వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. సంస్థ, రియల్ ఎస్టేట్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లోకి ప్రవేశిస్తూ, అరేబియన్ కన్స్ట్రక్షన్ కంపెనీ ఇండియాలో మెజారిటీ వాటాను కొనుగోలు చేసినట్లు ప్రకటించింది.ఇన్ఫ్రాస్ట్రక్చర్ మరియు రియల్ ఎస్టేట్ రంగంలో ఏసిసి ఇండియా విశ్వసనీయమైన పేరు, అత్యున్నత నాణ్యత గల హై–రైజ్ మరియు ల్యాండ్‌మార్క్ నిర్మాణ ప్రాజెక్టులలో ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉంది.ఈ వ్యూహాత్మక పెట్టుబడి సింప్లీజిత్ గ్రూప్ యొక్క రియల్ ఎస్టేట్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో అధికారిక ప్రవేశానికి సంకేతం. ఇది ఆవిష్కరణ, ఆర్థిక నైపుణ్యం, మరియు స్థిరమైన అభివృద్ధి ఆధారంగా విస్తరణ దిశగా కొత్త దశను ప్రారంభిస్తుంది. గ్రూప్ యొక్క ఇంజనీరింగ్ ప్రతిభను, సింప్లీజిత్ గ్రూప్ యొక్క ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ మరియు వ్యూహాత్మక ఫండింగ్ సామర్థ్యాలను కలిపి, ఈ భాగస్వామ్యం ప్రపంచ ప్రమాణాలతో కూడిన రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. మధ్యప్రాచ్యంలోని ప్రముఖ ఫ్యామిలీ ఆఫీసులు మరియు అంతర్జాతీయ ఇన్వెస్టర్లతో ఉన్న బలమైన సంబంధాల ద్వారా, విస్తరణకు అవసరమైన వృద్ధిని సింప్లీజిత్ సమకూర్చనుంది.అరేబియన్ కన్స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) మేనేజింగ్ డైరెక్టర్ అనీ రే ఈ అభివృద్ధి పట్ల మాట్లాడుతూ ? "సింప్లీజిత్ గ్రూప్ యొక్క స్పష్టమైన దృష్టి మరియు విస్తరణ దిశగా చూపిన సిద్ధత ఈ భాగస్వామ్యానికి బలమైన పునాది. ఇండియా వృద్ధికి ఇది కొత్త అధ్యాయం అవుతుంది. కలిసి, మేము ప్రపంచ అనుభవాన్ని, స్థానిక అవగాహనను కలిపిన సమగ్ర రియల్ ఎస్టేట్ మరియు ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరిష్కారాలను అందించబోతున్నట్లు తెలిపారు. అనంతరం సింప్లీజిత్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ అభిజిత్ జయంతి మాట్లాడుతూ సింప్లీజిత్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ అభిజిత్ జయంతి మాట్లాడుతూ "ఏసిసి గ్రూప్‌తో భాగస్వామ్యం మా విస్తరణ దృష్టిని మరింత బలపరుస్తోంది. మా ఆర్థిక బలం మరియు ఏసిసి యొక్క ఆర్కిటెక్చరల్ ప్రతిభను సమన్వయం చేస్తూ, భారత రియల్ ఎస్టేట్ రంగంలో కొత్త ప్రమాణాలను సృష్టించాలనుకుంటున్నామన్నారు.ఇది కేవలం ఆర్థిక కొనుగోలు కాదు ? విజన్, సామర్థ్యం, సంస్కృతి సమన్వయానికి సంకేతం. 14వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ఈ సమయంలో, మేము ఆవిష్కరణ, స్థిరత్వం, మరియు ప్రతిభతో నిండిన కొత్త దశను ప్రారంభిస్తున్నాం. శ్రీ అనీ రే గారి నాయకత్వంలో, భారత ఇన్ఫ్రాస్ట్రక్చర్ వృద్ధి కథలో భాగస్వాములవుతున్నట్లు చెప్పారు.